


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 332 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 | వెల : 4/-




### ప్రాజెక్టుల వివాదాలను

## పరిష్కరించాలి

ఎమ్మార్ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. కీలక అంశాలపై చర్చ

వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలి

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

- "తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తాం
- తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయి
- రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యం
- గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణం

హైదరాబాద్

దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను - మిగతా3లో




## మైతీలు వెనక్కి తగ్గారా ?

- మణిపూర్ గవర్నర్‌కు ఆయుధాలు అప్పగింత !
- మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసింద
- రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది.
- గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది
- మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్




## పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్ట్స్ మనుషులకేనా?

- పిల్లులలో ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు
- తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది
- పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు

# ఈ ప్రమాదం.. గత ప్రభుత్వ వైఫల్యమే



- రెండు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి
- నాకు హెలికాప్టర్లో తిరగాలి అన్న షోకు లేదు
- గత ప్రభుత్వం నీటి తొలగింపు పనులు చేపట్టి ఉంటే ప్రమాదం జరగకపోయేదన్న మంత్రి
- హరీశ్ రావు రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- మేము ప్రజాస్వామ్యుతంగా జరిగిన ప్రమాదంపై అందరూ చూసేందుకు అనుమతి ఇస్తున్నాం.
- రెండు నెలల్లో తిరిగి సొరంగం తవ్వకాల పనులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

మహబూబ్ నగర్:

మరో రెండు మూడు రోజుల్లో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అదే సమయంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను రెండు, మూడు నెలల్లో పునః ప్రారంభిస్తామన్నారు మంత్రి.' పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. ఈరోజు ఎస్ఎల్బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతోంది. హరీష్ రావు మాటలు పూర్తి అబద్ధాలు.. గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీల గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ వాళ్లు పనులు వదిలిపెట్టి వెళ్లారు. వారు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీల నీళ్లు వచ్చి, మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవి. మేము ప్రజాస్వామ్యుతంగా జరిగిన ప్రమాదంపై అందరూ - మిగతా3లో



### రేవంత్.. మెట్రో అడ్డుకున్నట్టు

## నిరూపించే దమ్ముందా?


- బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో..
- రేవంత్‌కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా?
- రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారు
- చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు
- ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరం

ఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి. నిజంగా రేవంత్‌కు ధైర్యం ఉంటే తాను మెట్రోను అడ్డుకున్నా అనే విషయం నిరూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు మెట్రోపై ప్లానింగ్ ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. గురువారం ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డి గాలి - మిగతా3లో

## ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి

- ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్
- పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ
- భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని
- యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారు







## పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు

- ఐరాసా భేటీలో తేల్చిచెప్పిన భారత్
- కశ్మీర్‌లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందని పాక్ ప్రతినిధి వ్యాఖ్య
- ప్రజాస్వామ్యం విషయంలో ఇతరులకు చెప్పే స్థాయి పాక్ కు లేదన్న భారత రాయబారి
- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ ఉపన్యాసాలు ఇస్తోందని పాక్‌పై ఫైర్

## ఆరు రోజులైనా ఇప్పటికీ రాలేదు రేవంత్ రెడ్డి

- ఎందుకింత బాధ్యతారాహిత్యం..? : హరీశ్‌రావు
- ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా?
- బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది
- టన్నెల్‌లోకి వెళ్లేందుకు మాకు అనుమతి ఇవ్వలేదు.



నాగర్‌కర్నూల్

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన జరిగి ఆరు రోజులైనా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ రాలేదు.. ఎందుకింత బాధ్యతారాహిత్యం..? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. టన్నెల్‌లోకి వెళ్లేందుకు మాకు అనుమతి - మిగతా3లో

# పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్ట్స్ మనుషులకేనా?

**భోపాల్ :** ఇప్పటికే యావత్ భారతదేశాన్ని బర్డ్ ఫ్లూ మహమ్మారి భయపెడుతుండగా.. ఇప్పుడు మరో అప్‌డేట్ వచ్చింది. ఈ వైరస్ కేవలం కోళ్లలోనే కాదు.. పిల్లులకూ వ్యాప్తిస్తోందని వైద్యులు నిర్ధారించారు. తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది. పిల్లులలో ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు అని నిపుణులు చెబుతున్నారు. పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు పెరుగుతున్నాయి.

'%ఎ5చీ%1 క్లాసికల్‌గా ఏవియన్ వైరస్. కానీ కొన్ని ఉత్పరివర్తనలు ఇతర జంతువులు, పక్షుల్లో వ్యాప్తిం చెందడానికి అవకాశాన్ని కల్పిస్తాయి. కోవిడ్-19 మాదిరిగానే.. ఇది కూడా తన ఆకృతి మార్చుకునే అవకాశం ఉన్నందున ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.' అని పలువురు నిపుణులు చెబుతున్నారు. అయితే, %ICAR-NIHSAD%, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్తలు.. ఈ జనవరిలో నాగ్‌పూర్ సరిహద్దులో ఉన్న చింద్వారాలో పిల్లులకు బర్డ్ ఫ్లూ సోకిన కేసులను గుర్తించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో కూడా కొన్ని పిల్లులు బర్డ్ ఫ్లూ తో మరిణించినట్లు చెబుతున్నారు. శాస్త్రీయ బృందం ఈ వైరస్ 2.3.2.1%ఋ% వంశానికి చెందినదిగా గుర్తించింది. ఇది భారతదేశం అంతటా పౌల్ట్రీలో వ్యాప్తికి కారణమైన %ఎ5చీ%1 కి చెందినదని పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన పిల్లులన్నింటిలో అధిక జ్వరం, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కనిపించాయని, నమూనా సేకరించిన ఒకటి నుండి మూడు రోజుల్లోపు అవి చనిపోతాయని నిపుణుల అధ్యయనంలో పేర్కొన్నారు. పిల్లులలో కనిపించే వైరస్‌లో 27 ఉత్పరివర్తనలు గుర్తించారు. మానవులతో సహా పెంపుడు




జంతువులు, అడవి పక్షులు, క్షీరదాలపై నిఘా అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ పక్షులతో పాటు.. జంతువుల్లోనూ విస్తరించడంతో జాగ్రత్త వహరించాల్సిన అవసరం ఉందన్నారు.

వైద్య నిపుణులు ఏమంటున్నారంటే..

'మానవులకు ఈ వైరస్ సోకడం చాలా అరుదు అయినప్పటికీ.. వైరస్ మనుషులకు, మనుషుకు మధ్య వ్యాప్తి చెందేందుకు అనువుగా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలి. ప్రస్తుతానికి మనుషులకు ఈ వైరస్ వ్యాప్తి చెందనప్పటికీ.. వైరస్‌లో కొనసాగుతున్న మార్పుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోంది.' అని వైరాలజిస్ట్‌లు చెబుతున్నారు. H5N1 మనుషులకు కొత్త. దానిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి మనుషులకు లేదు. ప్రస్తుతం పక్షుల నుంచి పక్షులకు వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్.. మనుషుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందేలా పరిణామం చెందితే.. పరిస్థితి ఆందోళనకరంగా ఉంటుంది' అన్నారు.

# మైతీలు వెనక్కి తగ్గారా ?

**ఇంఫాల్ :** మైతీ వర్గానికి చెందిన అరంబై తెంగోల్ సభ్యులు.. మణిపూర్ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు.. ఇవాళ ఆయుధాలను సరెండర్ చేశారు. ఈనెల 25వ తేదీన గవర్నర్ భల్లాతో జరిగిన మీటింగ్ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. హింసాత్మకంగా మారిన ఆ ఘర్షణల్లో వందల సంఖ్యల జనం మరణించారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది. కంగ్‌పోక్పీ, ఇంఫాల్ ఈస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, ఇంఫాల్ వెస్ట్, కాక్‌చింగ్ జిల్లాల్లో ఆయుధాలను అప్పగించారు. ప్రభుత్వ దళాల నుంచి అక్రమంగా లూటీ చేసిన ఆయుధాలను వారం రోజుల్లోగా సరెండ్ చేయాలని ఫిబ్రవరి 20వ తేదీన రాష్ట్ర ప్రజల్ని గవర్నర్ కోరారు. ఈ నేపథ్యంలో అరంబై తెంగోల్ గ్రూపు సభ్యులు ఇవాళ ఆయుధాలను అప్పగించారు. ఆయుధాలను సరెండర్ చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం తెలిపింది. తమ షరతులకు అంగీకరిస్తే ఆయుధాలు సరెండర్ చేస్తామని మైతీ గ్రూపు




పేర్కొన్నది. ఆ సంస్థ పీఆర్వో రాబిన్ మాన్‌గంగ్ కవైరక్‌పార్.. గ్రూపు తరపున గవర్నర్‌ను కలిశారు. ఆయుధాల అప్పగింతకు గడవు వెల్లడించలేదు.

గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది. మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. మైతీ తెగలకు ఎస్టీ హోదా ఇవ్వాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ.. 2023 మే నెలలో మణిపూర్‌లో భారీ ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత ఆ రాష్ట్రంలో ఊచకోత ప్రారంభమైంది. కుక్కీ గిరిజనుల్ని నిర్దాక్షిణ్యంగా చంపినట్లు అరంబై తెంగోల్‌పై ఆరోపణలు వచ్చాయి. మణిపూర్‌లో హింస చోటుచేసుకున్న సమయంలో.. అరాచక శక్తులు .. పోలీసు స్టేషన్లు, ఔట్ పోస్టుల వద్ద ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. లూటీ అయిన ఆరు వేల ఆయుధాల్లో ఇప్పటి వరకు 2500 ఆయుధాలు మాత్రమే సరెండర్ చేశారు. రెండు వర్గాల హింసలో 260 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 వేల మంది నిరాశ్రయులయ్యారు. మైతీలు హిందూ కులస్థులు. వాళ్లు ఎక్కువ శాతం ఇంఫాల్ లోయ ప్రాంతాల్లో నివసిస్తుంటారు. కుక్కీల్లో ఎక్కువ శాతం క్రైస్తవులు ఉన్నారు. వాళ్లు కొండల్లో జీవిస్తుంటారు. అయితే రెండు వర్గాల ప్రజల మధ్య ఇప్పుడు బలోపేతమైన బఫర్ జోన్లను ఏర్పాటు చేశారు

# ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి

**న్యూఢిల్లీ:** మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యమునా, సరస్వతి మాతలు క్షమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విషయంలో లోపాలున్నా, భక్తులెవరైనా అసౌకర్యానికి గురైనా మన్నించాలని కోరారు. మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగిసింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు. అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు. ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'మహా కుంభమేళా పరిపూర్ణమయ్యింది. ఏకత్వాన్ని చాటే ఈ మహాయజ్ఞం సుపంపన్నమయ్యింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా 140 కోట్ల దేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనకు ఆలంబనగా నిలిచింది. ఇంతటి భారీ కార్యక్రమంలో తాము భక్తులకు సేవలు అందించడంలో విఫలమైతే క్షమాపణలు' అని ప్రధాని మోదీ మహాకుంభ్ ముగిసిన సందర్భంగా తన బ్లాగ్‌లో రాశారు.

**ఐక్యతకు ప్రతీక**

మహాకుంభ్‌కు సంబంధించి మోదీ ఈ బ్లాగ్‌లో పలు విషయాలు ప్రస్తావించారు. 2024, జనవరి 22న తాను అయోధ్యలోని రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో దేవుని భక్తితో కూడిన దేశభక్తి గురించి మాట్లాడానని బ్లాగ్ మొదట్లో ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో



జరిగిన మహా కుంభమేళాకు దేవుళ్లు, దేవతలు తరలివచ్చారు. సాధువులు, మహాత్ములు, పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులా ఇలా అందరూ కలసివచ్చారు. కుంభమేళా నేపథ్యంలో దేశంలోని చైతన్యశక్తిని మనమంతా చూశాం. ఈ మహా కుంభమేళా ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ 140 కోట్ల దేశవాసుల నమ్మకానికి ఆలంబనగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు.

**ఆశ్చర్యపోయిన ప్రపంచం**

గత 45 రోజులుగా ప్రతిరోజూ, దేశంలోని ప్రతి మూల నుండి లక్షలాది మంది సంగమతీరం వైపు ఎలా కదులుతున్నారో చూశాను. గంగా, యమున, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేస్తున్నప్పుడు ప్రతి భక్తునిలోనూ ఉత్సాహం శక్తి, విశ్వాసం తొణికిసలాడింది. ప్రయాగ్‌రాజ్ లో జరిగిన ఈ మహా కుంభమేళా ఆధునిక యుగంలోని విధాన నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. యావత్ ప్రపంచంలో ఇంత పెద్ద ఉత్సవం ఎక్కడా జరగనే లేదు. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు. ఒకే నది ఒడ్డున, త్రివేణి సంగమం తీరంలో కోట్లాది మంది స్నానం చేయడాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఈ కోట్లాది మందికి అధికారిక ఆహ్వానం లేదు.. ముందస్తు సమాచారం కూడా లేదు. అయినా మహా కుంభమేళాకు తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసి గంగామాత ఆశీర్వాదాలు అందుకున్నారు. వీటికి సంబంధించిన దృశ్యాలను ఎప్పటికీ మరిచిపోలేను. సంతృప్తితో నిండిన ఆ భక్తుల ముఖాలే నిత్యం కనిపిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

**కొత్త రికార్డులు**

మహా కుంభమేళాలో స్నానం చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నవారి సంఖ్య కొత్త రికార్డులను సృష్టించింది. కుంభమేళా నుండి తిరిగి వెళ్లినవారు వారితో పాటు ఈ పుణ్య జలాలను తమ ప్రాంతాలకు తీసుకువెళ్లి, లక్షలాది మంది చేత కుంభస్నానం చేయించారు. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని ఉదంతం. ప్రయాగ్‌రాజ్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అధికారులు మునుపటి కుంభమేళా అనుభవాల ఆధారంగా నూతన ప్రణాళికను రూపొందించారు. అమెరికా జనాభాకు దాదాపు రెట్టింపు జనాభా ఈ ఐక్యతా కుంభమేళాలో పాల్గొని స్నానాలు చేశారు.

దేశంలోని ప్రతీ భక్తుడూ భాగస్వామి

ఈ మహా కుంభమేళా భారతదేశ జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేసింది. 144 ఏళ్ల తర్వాత జరిగిన ఈ మహా కుంభమేళా భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది అభివృద్ధి చెందిన భారతదేశం అందించిన సందేశంగా నిలిచింది. దేశంలోని ప్రతి భక్తుడు ఈ మహా యాగంలో భాగస్వామి అయ్యాడు. భారతదేశం అందించిన ఈ మరపురాని దృశ్యం కోట్లాది మందిలో ఆధ్మాత్మికతను పెంపొందించింది. నాడు బాలుడి రూపంలో శ్రీకృష్ణుడు తన తల్లి యశోదకు తన నోటిలో విశ్వాన్ని చూపించాడు. అదేవిధంగా ఈ మహా కుంభ్ ప్రపంచానికి భారతీయులు అపార శక్తి రూపాన్ని చూపింది.

## ఎడతెగని హిమపాతం.. స్కూళ్లు, కాలేజీలు మూసివేత




**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌ను హిమపాతం ఇంకా వీడటం లేదు. లాహౌల్ స్పితి జిల్లాలో ఎడతెగని రీతిలో భారీగా మంచు కురుస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి అడపాదడపా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. భారీగా మంచు పడుతున్న నేపథ్యంలో లాహౌల్ స్పితి జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్ర విద్యాశాఖ అదేశాలు జారీ చేసింది. గడచిన మూడు రోజులుగా లాహౌల్ స్పితిలో హిమపాతం కురుస్తోంది. నేడు (గురువారం) సిమ్లాలో తేలికపాటి వర్షం కుర్తుస్తోంది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం మనాలి సమీపంలోని ధుండిలో కొండచరియలు విరిగిపడిన కారణంగా, లేహ్ మనాలి హైవేను మూసివేశారు. దీంతో మనాలిలోని సోలాంగ్ వ్యాలీని దాటి ముందుకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. అటల్ టన్నెల్ దక్షిణ, ఉత్తర పోర్టల్‌లలో రెండు అడుగుల ఎత్తున మంచు పేరుకుపోయింది. ఇటువంటి పరిస్థితిలో స్థానికులు తమ ఇళ్లలోనే ఉండాలని, బయటకు రావద్దని అధికారులు సూచించారు. ధర్మశాలలో భారీ వర్షం కారణంగా పోలీసు నియామక ప్రక్రియను మార్చి 9కి వాయిదా వేశారు. వాతావరణ శాఖ(%వీవ్‌వశీతీశీశ్రీశీస్త్రఱఎశ్రీ ఱవజూఋతీఎవత్%) తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోహ్తాంగ్ పాస్ వద్ద దాదాపు రెండున్నర అడుగుల మేరకు మంచు కురిసింది. ఈ కారణంగా ఫిబ్రవరి 19 నుండి లాహౌల్ స్పితికి హెచ్‌ఆర్‌టీసీ బస్సు సర్వీసులను నిరవధికంగా నిలిపివేశారు. ఫిబ్రవరి 26- 28 మధ్య భారీ వర్షాలు/హిమపాతం సంభవించే అవకాశం ఉన్నందున హిమాచల్ ప్రదేశ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు



జమ్మూకశ్మీర్ లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందంటూ పాకిస్థాన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) మానవ హక్కుల మండలి సమావేశంలో పాక్ ప్రతినిధి, ఆ దేశ మంత్రి అజం నజీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆయన ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండించిన భారత రాయబారి క్షితిజ్ త్యాగి.. ప్రజాస్వామ్యం విషయంలో భారత్ కు చెప్పేంత సీన్ పాక్ కు లేదని కొట్టిపారేశారు. అంతర్జాతీయ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ నీతి వాక్యాలు వల్లించడం మానుకోవాలని హితవు పలికారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాల వల్ల దశాబ్దాలుగా దెబ్బతిన్న జమ్మూకశ్మీర్, లద్దాఖ్ లలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని క్షితిజ్ త్యాగి చెప్పారు. ఆ రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘనకు, మైనారిటీలపై వేధింపులకు పేరొందిన పాకిస్థాన్ ఈ విషయంలో ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదమని అన్నారు. భారత్ కే కాదు మరే దేశానికీ సలహాలు ఇచ్చే స్థాయి పాకిస్థాన్ కు లేదన్నారు. భారత్ పై అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం మానేసి తమ దేశంలో పరిస్థితిని చక్కదిద్దడంపై, ప్రజలకు సుపరిపాలన అందించడంపై దృష్టిపెట్టాలని త్యాగి హితవు పలికారు.

## అలాంటి వారిని ఉరితీయాలి.. పూణే దారుణంపై డిప్యూటీ సీఎంలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్

**ముంబై:** మహారాష్ట్ర పూణేలోని ఓ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో దారుణం జరిగింది. నిలిపి ఉన్న బస్సులో నిందితుడు.. యువతిపై దారుణానికి ఒడిగట్టాడు . ఈ దుర్ఘటనపై మహారాష్ట్ర అధికార శివసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధినేత డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌లు ఈ తరహా దారుణాలకు పాల్పడే నిందితుల్ని ఉరితీయాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బస్సులో జరిగిన దుర్ఘటనపై మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ తరుణంలో శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి చెందిన పార్టీ నేతలు గురువారం స్వర్‌గేట్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన బాట పట్టారు. మహా ప్రభుత్వం మహిళల భద్రత కంటే ఉచితాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ తరుణంలో బస్సు దుర్ఘటనపై ఏక్‌నాథ్ షిండే స్పందించారు. పుణే ఘటన చాలా దురదృష్టకరం. నిందితులు ఎవరైనా ఉపేక్షించబోం. అలాంటి వారిని ఉరితీయాలి'అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు అజిత్ పవార్ సైతం దారుణంపై మీడియాతో మాట్లాడారు. స్వర్గేట్ బస్ స్టేషన్‌లో జరిగిన అత్యాచార ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం, అవమానకరమైనది. నిందితుడు చేసిన నేరం క్షమించరానిది. ఇలాంటి నేరస్తులకు మరణశిక్ష తప్ప మరొకటి ఉండదు. దారుణంపై సమాచారం అందుకున్న వెంటనే నిందితుల్ని అరెస్ట్ చేయాలని పూణే పోలీసు కమిషనర్‌ను ఆదేశించినట్లు చెప్పారు.

**ఇంటికి వెళ్లేందుకు.. బస్సు కోసం ఎదురు చూస్తూ**

పూణేలోని నిత్యం రద్దీగా ఉండే స్వర్గేట్ బస్టాండ్‌లో యువతిపై నిందితుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. సతారా జిల్లాలోని ఫల్తానా ప్రాంతానికి చెందిన యువతి మంగళవారం తెల్లవారుజామున పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న స్వర్గేట్ బస్టాండ్‌లో బస్సు కోసం వేచిచూస్తోంది. అసలే ఆలస్యం అవుతుంది. బస్సులు కనిపించడం లేదని యువతి ఆందోళనకు గురైంది. ఆ సమయంలో బాధితురాలికి సమీపంలో దత్తాత్రేయ రాందాస్ గాడే (36) కనిపించాడు. బస్సులు రాకపోకల గురించి ఆరా తీసింది. సమీపంలో ఓ ఉన్న బస్సును చూపిస్తూ.. ఆ బస్సు మీ ఊరు వెళుతుందని నమ్మించే ప్రయత్నించాడు. ప్లాట్‌ఫారమ్ మీదకు రావాల్సిన బస్సు ఆక్కడ ఎందుకు ఆగి ఉంది? ఆగి ఉంటే లైట్లు ఎందుకు ఆర్పేశారు? అని ఇలా ప్రశ్నించింది. దీంతో గాడే.. బస్సులో ప్రయాణికులు ఉన్నారని, అందరూ నిద్రలో ఉండడం వల్ల లైట్లు ఆర్పేశారు. కావాలంటే మీరే చూడండి అంటూ యువతిని నమ్మించాడు. గాడే మాటల్ని నమ్మిన యువతి బస్సు దగ్గరికి వెళ్లింది. ప్రయాణికులు ఉన్నారా? లేరా? అని చూసేందుకు బస్సు డోర్ ఓపెన్ చేసింది.

సూర్య తెలుగు దినపత్రిక
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025

# ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలి

**హైదరాబాద్:** పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ(గురువారం) సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎమ్మార్ ప్రతినిధుల సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ పాల్గొన్నారు.



**ఆ ఒప్పందాల్లో అక్రమాలు..**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి హాజరయ్యారు. వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ ప్రతినిధులు కోరారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయికు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుందని గుర్తుచేశారు. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి చీఫ్ సెక్రెటరీ సారధ్యంలో అయిదు గురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసిందని వివరించారు.

**ఓ కమిటి ఏర్పాటు చేయాలి..**

మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమోదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఈ ప్రమాదం.. గత ప్రభుత్వ వైఫల్యమే

-మొదటిపేజీ తరువాయి

చూసేందుకు అనుమతి ఇస్తున్నాం. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న మాకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. వాళ్ల హయాంలో 1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టి నామమాత్రపు పనులు చేశారు. వారి హయాంలోనే నీటి పారుదల శాఖ నిర్వీర్యం అయ్యింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరు కూడా పరామర్శకు రాలేదు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దేవాదులలో ఏడుమంది చనిపోతే, అస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయి. హరీష్ ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడారా?, ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేకున్న పరిస్థితి. ఇప్పుడు ఇక్కడకి వచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. గతంలో శ్రీశైలం పవర్ ప్లాంటులో అగ్ని ప్రమాదం జరిగి ఆరుగురు ఉద్యోగులు మృత్యువాత పడితే కేసీఆర్ వెళ్లి చూడలేదని విమర్శించారు. పాలమూరు పంప్‌హౌస్‌లో ప్రమాదం జరిగినప్పుడు కూడా ఆరుగురు చనిపోయారని, అప్పుడూ స్పందించలేదని అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది భక్తులు చనిపోతే కేసీఆర్ వెళ్లలేదని విమర్శించారు. మాసాయిపేట రైలు ప్రమాదంలో చిన్నారులు చనిపోయినప్పుడు కూడా ఆయన పరామర్శించలేదని పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు మాత్రం హరీశ్ రావు ప్రమాదం జరిగిన చోటుకు వచ్చి రాజకీయం చేయాలని చూశారని ధ్వజమెత్తారు. హరీశ్ రావుకు అనుభవం ఉంటే పదేళ్లలో ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. సొరంగంలో నిపుణుల చర్యలకు ఇబ్బంది కాకూడదని అందరినీ లోనికి పంపించడం లేదని వెల్లడించారు. బురద తొలగింపు పనులు జరుగుతున్నట్లు



చెప్పారు.

దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయి హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా..ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేకున్న పరిస్థితి.ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. పాలమూరు రంగారెడ్డి లో 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నిరంది ఇవ్వలేదు. ఎస్ఎల్బీసీకి కరెంట్ కట్ చేస్తే డి ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయి అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశాడు. నాకు హెలికాప్టర్ లో తిరగాలి అన్న షోకు లేదు.. నేను ఓ పైలట్ ను. భారతదేశంలో టన్నెల్ ప్రమాదాలలో అత్యంత నిపుణులను కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా మా ప్రభుత్వం సహి చర్యలు నిర్వహించింది. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు ప్రత్యేక అబద్ధాలు ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాను' ' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# రేవంత్.. మెట్రో అడ్డుకున్నట్టు నిరూపించే దమ్ముందా?

-మొదటిపేజీ తరువాయి

మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనని హెచ్చరించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు అయినా తాను అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రోకు సంబంధించి మొన్న ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని.. ఆ నెపం తన మీదకు నెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి గాలి మాటలు. బెదిరింపు రాజకీయాలకు నేను భయపడను. నేను మెట్రోను అడ్డుకున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నిజంగా రేవంత్‌కు దమ్ము, ధైర్యం ఉంటే ఇది



నిరూపించాలి. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలను మానుకోవాలి. సీఎం స్థాయి వ్యక్తి అవగాహన లేక మాట్లాడుతున్నారు. ఇలాంటి వ్యక్తి తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో.. ప్రధాని నరేంద్ర మోదీని అడిగి.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రజలకు హామీలు ఇచ్చారా?. హామీల, పథకాల అమలు విషయంలో మాపై తోసేసి చేతులు దులుపుకుంటున్నారు. దమ్ములేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పథకాలకు అవసరమైన వనరులు సమకూర్చుకోవాల్సిన బాధ్యత సీఎంకు లేదా?. ప్రధానికి కాగితం ఇవ్వగానే పనులు అయిపోతాయా? అని ప్రశ్నించారు.

**సీఎం రేవంత్ రెడ్డి కి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్**

అంతకుముందు, ప్రధానితో సమావేశానంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'హైదరాబాద్‌లో మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానిస్తాం అన్నారు. అలాగే, తెలంగాణ అభివృద్ధికి అవసరమైన ఐదు ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# శివా..శివా.... పూజ చేసుకొని వచ్చేసరికి ..మాయం

**నిజామాబాద్ :** మహా శివరాత్రి వేళ భక్తులు ఆలయాల దారి పడితే, దొంగలు మాత్రం భక్తుల ఇంటి దారి పట్టారు. కేవలం రెండు గంటల వ్యవధిలో మూడు గృహాలలో పట్టపగలు చోరీకి పాల్పడడం సంచలనంగా మారింది. శివరాత్రికి శైవక్షేత్రాలలలో పూజలు నిర్వహించేందుకు భక్తులు వెళ్లిన సమయంలో అపరిచితులు గృహాలలోకి ప్రవేశించి డ్యూటీ చేశారు. ఈ చోరీలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.లోని ఏకశిలా నగర్ పెద్దమ్మ గుడి, గంగస్థాన్, ఆర్టీసీ కాలనీలలో బుధవారం చోరీ జరిగింది. మొత్తం 3 గృహాలలోకి ప్రవేశించిన అపరిచితులు నగదుతో పాటు, బంగారు నగలను చోరీ చేసినట్లు తెలుస్తోంది. మహా శివరాత్రి కావడంతో 3 గృహాలకు తాళాలు వేసి ఇంటి యజమానులు దగ్గర లోని శివాలయానికి పూజలు నిర్వహించేందుకు వెళ్లారు. ఇదే తగిన సమయం అనుకున్న వారు పట్టపగలు 3 గృహాల తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఏకశిలా నగర్ పెద్దమ్మ గుడి సమీపంలో గల ఓ ఇంట్లో చొరబడి రూ. 60 వేల నగదు, గంగస్థాన్ లో గల ఇంటిలో 25 తులాల బంగారు నగలు, ఆర్టీసీ కాలనీలో గల ఓ ఇంటిలోకి ప్రవేశించి 4 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు సమాచారం. ఈ మూడు చోరీలు ఒకే తరహాలో జరగడంతో, ఒకే ముఠా చోరీలకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.పూర్తి చేసుకొని తమ ఇళ్లకు వచ్చిన యజమానులు తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి షాక్ కు గురయ్యారు. ఆ తర్వాత దొంగలు పడినట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. అలాగే చోరీకి గురైన సొమ్ము గురించి ఇంటి యజమానుల ద్వారా వివరాలు ఆరా తీశారు. స్థానికంగా గల సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి ద్విచక్ర వాహనంపై దొంగలు వచ్చి లూటీ చేసినట్లు గుర్తించారు. పట్టపగలు చోరీలు జరగడంతో పోలీసులకు దొంగలు ఛాలెంజ్ విసిరిన ట్లుగా భావించవచ్చు. సాధ్యమైనంత త్వరగా దొంగలను అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఇంటి యజమానులు కోరుతున్నారు.సీసీ కెమెరాలలో గల ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఇప్పటికే దొంగల కోసం వేట మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే శివరాత్రి కావడంతో పోలీసులు ఆలయాల బందోబస్తు విధుల్లో ఉన్న సమయం అనుకూలంగా మార్చుకొని చోరీలు జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు క్లూస్ టీమ్ ద్వారా కూడా ఆధారాలు సేకరించి, సాధ్యమైనంత త్వరగా వారిని పట్టుకొనేందుకు గాలింపు చేపట్టారు. కేవలం రెండే రెండు గంటల వ్యవధిలో చోరీలు జరిగినట్లు గుర్తించిన పోలీసులు కూడా షాక్ కు గురయ్యారు. ఇంత ఫాస్ట్ గా చోరీలకు పాల్పడిన వారు తప్పక చోరీలు చేయడంలో టాలెంట్ ఉన్న వారేనని స్థానికులు భావిస్తున్నారు.

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

-మొదటిపేజీ తరువాయి

చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి కచ్చితంగా తెలియదు.. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగింది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## రాజకీయాలు చేయడం కోసం వెళ్లారా?'

**హైదరాబాద్:** ఎస్ఎల్బీసీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతల తీరు చూస్తుంటే వారు రాజకీయాలు చేయడం కోసమే అక్కడకు వెళ్లినట్లు ఉందని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ఎస్ఎల్బీసీ ఘటనను ప్రకృతి విలయలాగా చూడాలి కానీ రాజకీయాలు చేస్తామనడం సరైంది కాదన్నారు. 'హరీష్ రావు రాజకీయాలు చేయడం కోసం ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదాన్ని వాడుకోవడం నిజంగా సిగ్గుచేటు. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే జరిగింది. కాళేశ్వరం టన్నెల్ కూలినప్పుడు ప్రాణ నష్టం జరిగింది.. మీరు ప్రతిపక్షాలకు అనుమతి ఇచ్చిన చరిత్ర లేదు. మేము పోయి రాజకీయం చేయలేదు. శ్రీశైలంలో పవర్ హౌస్ ఫెయిల్ అయినప్పుడు ఆ జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని, మల్లు రవిని పోనియ్యలేదు. మీరు పర్మిషన్ అడగకున్నా %ంశ్రీఎఎ% కి పోతం అంటే పోనిచ్చినం. హరీష్ రావు రెస్క్యూ టీమ్ కు సలహాలు ఇవ్వనక్కర్లేదు. అక్కడ ఏజెన్సీలు పని చేస్తున్నాయి. ఎనిమిది మంది కుటుంబాలను ఎలా ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. రెస్క్యూ ను ప్రభ్వుం రిజాల్వ్ చేస్తుంది' అని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## ఆరు రోజులైనా ఇప్పటికీ రాలేదు రేవంత్ రెడ్డి..

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వలేదు. సహాయ చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ప్రజాప్రతినిధులం మంత్రిని కలవకూడదా..? ప్రమాదానికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడకూడదా..? ఇదెక్కడి ప్రజా పాలన..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు నిలదీశారు. ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమే. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా..? కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్ఎల్బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి నోరెత్తడం లేదు. కృష్ణా జలాలపై మేము నిలదీసిన తర్వాత కేఆర్ఎంబీ వద్దకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## పోలింగ్ ముగిసింది.. గెలిచేదెవరు..



**హైదరాబాద్ :** తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను లెక్కిస్తారు. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహించడంతో ఫలితాలు వెల్లడించడానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. మొత్తం మూడు స్థానాలకు పోలింగ్ జరిగినప్పటికీ.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి ఆకర్షిస్తోంది. మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ జరిగింది. ఎవరు గెలిచినా మూడో ప్రాధాన్యత ఓటుతోనే గెలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 56 మంది అభ్యర్థులు ఉన్నా.. నాలుగు, మూడు స్థానాల్లో నిలిచే అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియతోనే విజేత తేలే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇంతకీ పోలింగ్ ముగిసింది. విజేత ఎవరనేదానిపై ఎవరి అంచనాలు వారివి. ఓటింగ్ సరళి ఆధారంగా ఎవరికి విజయవకాశాలు ఎక్కువగా ఉన్నాయో తెలుసుకుందాం.

**గెలుపు అవకాశాలు ఎవరికంటే..**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటినుంచి బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ ప్రచారం నిర్వహించింది. బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి పోటీచేశారు. ఈ ఇద్దరూ విజయంపై ధీమాగా ఉన్నారు. పార్టీ కేడర్‌తో పాటు ఆర్థికంగా బలవంతులు కావడంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటికీ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనేది ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. తుది ఫలితం ఎలాఉన్నా.. మొదటి మూడు స్థానాల్లో మాత్రం నరేందర్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ నిలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ ముగ్గురిలో రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లు అధికంగా పొందిన అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో బీసీ వాదం గట్టిగా వినిపించింది. బీసీ సామాజికవర్గానికి చెందిన పట్టభద్రులు తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని డిసైడ్ అయితే మాత్రం ప్రసన్న హరికృష్ణ మొదటి లేదా రెండో ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం ఉంది. కాంగ్రెస్ టికెట్ ఆశించి.. టికెట్ రాకపోవడంతో బీఎస్పీ నుంచి బరిలోకి దిగిన ప్రసన్న హరికృష్ణ వైపు పట్టభద్రులు మొగ్గుచూపారనే ప్రచారం ఎక్కువగా జరుగుతోంది. ప్రధానపోటీ మాత్రం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ మధ్య ఉండొచ్చని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మూడోస్థానానికి పరిమితమయ్యే ఛాన్స్ ఉందనే చర్చ జరుగుతోంది.

**రెండో ప్రాధాన్యత ఓటుతో..**

ప్రసన్న హరికృష్ణ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ సానుభూతిపరుడిగా ఉన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఆయన అధికారపార్టీ వైపే ఉంటారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో కొందరు ప్రసన్న హరికృష్ణకు లోపాయికారిగా సహకరించారనే ప్రచారం జరిగింది. దీంతో నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన కాంగ్రెస్ సానుభూతిపరులు తప్పకుండా రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంది. అలాగే అంజిరెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నుంచి పోటీచేస్తున్న శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లలో ఎక్కువమంది ప్రసన్న హరికృష్ణకు రెండో ప్రాధాన్యత ఇచ్చే ఛాన్స్ ఉంది. దీంతో రెండో ప్రాధాన్యత ఓటుతో ప్రసన్న హరికృష్ణ గెలుస్తారనే ప్రచారం గట్టిగా వినిపిస్తోంది.

# కమనీయం శివపార్వతుల కల్యాణం..









**శివ నామస్మరణతో మార్మోగిన చిన్న అనంతగిరి దేవాలయం.. పరవశించిన అశేష భక్తజనం.. కిక్కిరిసిన శైవక్షేత్రాలు**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 27** ఆది దంపతుల కల్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు భక్తజన సమూహం, మంగళవాయిద్యాల నడుమ శివపార్వతుల పెళ్లి తంతు కమనీయంగా..రమణీయంగా జరిగింది.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని చిన్న అనంతగిరి దేవాలయం, శివరాంపల్లి శివాలయం,కాటేదాన్ కన్యకా పరమేశ్వరి దేవాలయం,ఉప్పర్ పల్లి శివాలయాలలో బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణ వేడుకలు అంగరంగ వైభోపేతంగా జరిగాయి.కళ్యాణ ఘట్టానికి ముందు వందలాది మహిళలు మంగళహారతులతో స్వామి ఉత్సవ విగ్రహమూర్తులతో పల్లకిలో బాజాభజాంత్రీలతో ఊరేగించారు.అనంతరం దేవాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కమనీయంగా జరిపించారు. భక్తులు కుటుంబసమేతంగా తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. గురువారం ఉదయం చిన్న అనంతగిరి దేవాలయాన్ని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం చిన్న అనంతగిరి దేవాలయంలో భక్తుల సౌకర్యర్థం అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ ఆలయానికి ప్రతి ఏటా భక్తుల రద్దీ పెరుగుతుండడంతో.. దీన్ని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కమిటీ సభ్యులు ముందస్తుగా సకల సౌకర్యాలను ఏర్పాట్లు చేశారు.

# జనరల్ ఎలక్షన్స్ ను తలపించిన ఎమ్మెల్సీ ఎన్నికలు





**ఉద్రిక్త పరిస్థితుల నడుమ ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు**

**మందమర్రి,ఫిబ్రవరి27(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలో జనరల్ ఎలక్షన్స్ ను తలపించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.గురువారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు 59 శాతం,టీచర్లు 97 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మెదక్- అదిలాబాద్ -నిజామాబాద్-కరీంనగర్ లో ఒక టీచర్ స్థానానికి,ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పోలీసుల భారీ బందోబస్తు నడుమ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్, బిజెపి,బీఎస్పీల మధ్య హోరాహోరీగా త్రిముఖ పోటీ జరిగింది.బ్యాలెట్ బాక్స్ లను ఎన్నికల అధికారులు భారీ భద్రత నడుమ జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూములకు తరలించారు.మార్చి మూడున ఓట్ల లెక్కింపు జరగనుంది.వచ్చే సోమవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

**ఘర్షణకు దారి తీసిన టెంట్**

పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల పోలింగ్ కేంద్రం పరిధి దాటి ప్రచారం కోసం వేసిన టెంట్ ఇరువర్గాలు నాయకుల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది.బిజెపి,కాంగ్రెస్ శ్రేణుల మధ్య చెలరేగిన స్థల వివాద ఘర్షణ పట్ల పరిస్థితి చేజారకుండా ఉండేందుకు ఎస్సై రాజశేఖర్ అక్కడి పరిస్థితులను ఉన్నత అధికారులకు తెలుపడంతో వెంటనే అక్కడకు చేరుకున్న ఎన్నికల అధికారి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, సీఐ శశిధర్ రెడ్డిలు పాల్గొని చాకచక్యంగా వ్యవహరించి ఇరువర్గాలను శాంతింపచేసి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

# శివపతాక జెండా ఆవిష్కరణ చేసుకోవడం సంతోషంగా ఉంది

## కృషి ఐటిఐ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, బ్రహ్మ కుమారీస్ ఇంచార్జ్ బీకే చంద్ర అక్కయ్య



**భువనగిరి,ఫిబ్రవరి27(సూర్య రేఖ)** మహా శివరాత్రి వేడుకల్లో బ్రహ్మకుమారీస్ ఆధ్వ ర్యంలో శివపతాక జెండా ఆవిష్కరణ చేసు కోవడం సంతోషంగా ఉందని కృషి ఐటిఐ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,ఇంచార్జ్ బికే చంద్ర అక్కయ్యలు అన్నారు.గురువారం స్థానిక భువనగిరి హౌసింగ్ బోర్డ్‌లో గల శాఖలో మహా శివరాత్రి సందర్భంగా శివ పతాక జెండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్ర మాని కి ముఖ్య అతిథిగా కృషి ఐటిఐ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ బికేచంద్ర అక్కయ్యలు హాజరై జెండాను ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ..బ్రహ్మకుమారీస్ సంస్థ స్థాపించి నేటికీ 89 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు.ఈ సంస్థ మానవాళికి ఎన్నో ఆధ్యాత్మిక సేవలు ఉచితంగా అందిస్తూ ఉందని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొని విశ్వంలో శాంతి స్థాపన కోసం బ్రహ్మకుమారిస్ పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.బాలేశ్వర్,బికె రామేశ్వర్,ఎం శ్రీనివాస్,బ్రహ్మచారి,బికె ముత్తిరెడ్డి,బికె అరుణ,ప్రేమలత,సరస్వతి, లావణ్య,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పల్ ఈదమ్మ గుడి ప్రాంగణంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం



**ఉప్పల్,ఫిబ్రవరి27(సూర్య రేఖ):**శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఈదమ్మ గుడి ప్రాంగణం స్వామి వారి కళ్యాణం భక్తుల కోలహాల మధ్య బుధవారం రాత్రి వేడుకగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రముఖులు స్థానికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.ఆలయాన్ని స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చాడ వాణిశ్రీ,అనూప్ కుమార్ దంపతులు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించగా,ప్రధాన అర్చకులు సిద్దేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వైభోగంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చర్ల సుధాకర్ రెడ్డి,గుడి చైర్మన్ మేకల దయాసాగర్ రెడ్డి,భక్తులు సర్వే ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ గోపాలకృష్ణ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** కరీంనగర్,మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం జిల్లా కేంద్రంలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ అలీ పరిశీలించారు.అనంతరం కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ..కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆయన అన్నారు.కామారెడ్డి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుడి నామినికి ఎస్బీఐ రూ.కోటి ప్రమాద భీమా చెక్కు పంపిణీ



**మందమర్రి,ఫిబ్రవరి27(సూర్య రేఖ)** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సాలరి అకౌంట్ కలిగి ఉండి ఇటీవల ప్రమాదంలో మరణం సంభవించిన సింగరేణి కార్మికుని కుటుంబ నామినికి రూ.కోటి ప్రమాద భీమా చెక్కును అందజేశారు.గురువారం పట్టణంలోని యాపల్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రితీష్ గుప్తా,బ్రాంచ్ మేనేజర్ టి రజనీ బుషన్ లు నామిని అయిన మృతుని సోదరి నాగుల అశ్వినికి రూ.కోటి ప్రమాద భీమా చెక్కును అందించారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ..సింగరేణి కార్మికులకు రూ.కోటి భీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని,ఆపద సమయంలో ఆ భీమా కుటుంబానికి ధీమాగా ఉంటుందని అన్నారు.సింగరేణి కార్మికులకు కార్పొరేట్ సాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ లో భాగంగా ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడు నాగుల సంతోష్ సోదరి నాగుల అశ్వినికి కోటి రూపాయల బీమా చెక్కును అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఫీల్డ్ అధికారి టి.వెంకటరమణ,బ్రాంచ్ సిబ్బంది అరుణ్,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు వినతి




**మందమర్రి,ఫిబ్రవరి27(సూర్య రేఖ)** సింగరేణి ఏరియాలోని సివిల్ పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నాయకులు సివిల్ ఎస్.ఈ రాముకు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి మాట్లాడుతూ..మందమర్రి ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ లో పర్మినెంట్ కార్మికుల సంఖ్యను పెంచాలని, వేసవికాలంలో ఓసీలలో ఇచ్చిన విధంగా సివిల్ అవుట్ డోర్ లో పనిచేస్తున్న వారందరికీ మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని,ఫిల్టర్ బెడ్ లలో పంపు డ్రైవర్లకు టార్చ్ లైట్లు ఇవ్వాలని,వాల్వ్ చాంబర్లలో ఇసుక నింపి స్పిండిల్ ఎత్తు పెంచాలని,చాలా రోజులుగా పనిచేయని మినరల్ వాటర్ ప్లాంట్ ను మరమ్మతులు చేసి కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సివిల్ పిట్ సెక్రటరీ ఆగిడి రాజ్ కుమార్,పంజా ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి జిఎం రెండు నాలుకల ధోరణి విడనాడాలి..

**సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు..**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** సింగరేణి గని కార్మిక సంఘం కార్యాలయ ఆవరణలో ప్రెస్ మీట్ 39 2025 జనవరి మొదటి వారంలో శాంతి గని 2 ను కలుపుకొని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు చేపడతామని పత్రికల సాక్షిగా పత్రిక ముఖంగా ప్రకటించడం జరిగింది.ఇది శాంతిఖని పరిసర గ్రామాల ప్రజలనే కాకుండా బెల్లంపల్లి పట్టణ ప్రజలను కూడా భయాందోళనకు గురిచేసే ప్రకటన వెంటనే స్పందించిన సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ,వివిధ గ్రామాలకు సంబంధించినటువంటి ప్రజలు ప్రజాప్రతినిధులు వెంటనే కమిటీలు ఏర్పాటు చేసుకొని మందమరి జిఎం ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకించారు.సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆకనపల్లి తెలకపల్లి లింగాపూర్ పాత బెల్లంపల్లి ఎన్ని గ్రామాల్లో కూడా సమావేశాలు ఏర్పాటు చేసి అటువంటి నష్టాన్ని పర్యావరణ విద్వాంసాన్ని నాశనమైపోయే జీవవైవిద్యాన్ని వివరిస్తూ సమావేశాలు నిర్వహించింది.ప్రజలు సింగరేణి కార్మిక సంఘాల ఓసి వ్యతిరేక పోరాటాలు నిరసనలకు వెనుకకు మళ్ళిన సింగరేణి యాజమాన్యం మందమరి జిఎం 2025 ఫిబ్రవరి 24 తేదీన శాంతిగాని ఓపెన్ కాస్ట్ చేస్తున్నారని పనిగట్టుకుని కొన్ని కార్మిక సంఘాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని,అటువంటి ప్రతిపాదన ఏది సింగరేణి యాజమాన్యం వద్ద లేదని,కార్మిక సంఘాల జేఏసీపై విషం కక్కుతూ,బుకాయిస్తూ రెండు నాలుకల ధోరణితో మరొక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఈ రెండు నాలుకల ధోరణిని వెంటనే విడనాడాలని మందమరి జి.ఎం.దేవేందర్ ని కోరడం జరిగిందని జేఏసీ నాయకులు తెలిపారు. శాంతికానిని ఇప్పటికే లాంగ్వాల్ మై ప్రాజెక్ట్ పేరుతో పిఎంఆర్ బోర్డర్ మైనర్ షార్ట్ సిఎంఆర్ దిగడానికి గని విస్తరణ లాంటి పేరుతో వేలకోట్ల రూపాయలు ఖర్చు చేశారు.కానీ వారి తప్పుడు ఇంజనీరింగ్ మైనింగ్ విధానాల వలన సీఎంఆర్ పనికి రాకపోగా బోల్టర్ మైనర్ కూడా అరకొరగా పనిచేస్తూ రోజుకు ఒక లారీ బొగ్గు కూడా రాణి పరిస్థితి శాంతిగనిలో కొనసాగుతున్నది.ఈ పరిస్థితుల నేపథ్యంలో మార్చి 6,వ తేదీన లాంగ్వాల్ మైన్ కోసం పర్యావరణ బోర్డు ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతుందని,ఐదు గ్రామాలకు నోటీసులు పంపించారు.జిఎం రెండు నాలుకల ధోరణి వలన ఈ ప్రజాభిప్రాయ సేకరణ లోపాయికారిగా ఓపెన్ కాస్ట్ కోసమా లాంగ్వాలు ప్రాజెక్టు కోసమా దీనిమీద రాతపూర్వకంగా ప్రజలకు సింగరేణి యాజమాన్యం భరోసాఇవ్వాల్సినటువంటి అవసరం ఉంది.కాబట్టి పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్న జీఎం తమ ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలు మానుకొని ప్రజలకు కార్మికులకు శ్రేయస్కరమైన నిర్ణయాలు విధానాలు సింగరేణి యాజమాన్యం తీసుకోవాలని,సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేస్తున్నది.లేనిపక్షంలో భారీత ప్రజలతో కలిసి చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు మందమరి జీఎం సింగరేణి యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎండి.ఓజియార్ హెచ్ఎంఎస్ టి,మనిరామ్ సింగ్,టిఎన్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కేంద్ర నాయకులు,ఎండి చాంద్ పాషా ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఏ.మహేందర్,రాష్ట్ర కన్వీనర్,ఎం. పోషమల్లు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నీరటి, రాజన్న, టిఎస్ యుఎస్ అధ్యక్షులు, జి.శంకర్, కన్వీనర్,జి. వెంకటస్వామి,పి దుర్గయ్య,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇనాయా ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం





### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** ఇనాయ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం మౌలాలి లోని కలర్ ఫంక్షన్ హాల్లో పేద ముస్లిం వికలాంగులకు,వితంతులకు రంజాన్ మాసం సందర్భంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ…పేద ముస్లిం ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వికలాంగులకు వితంతువులకు బియ్యం పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దిన్,సయ్యద్ అభిబ్,సయ్యద్ అఫ్సర్,మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్







**ఉప్పల్,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** మహా శివరాత్రి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ శాంతి యూత్ క్లబ్ ఎస్.వి.శశిధర్ ఆధ్వర్యంలో ఎస్ వైసి మునిసిపల్ గ్రౌండ్ లో బుధవారం రాత్రి నిర్వహించిన చాందిని క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి గ్రేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... శాంతి యూత్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల్ని ఆయన అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ నిర్వహించడం యువకులను ప్రోత్సహించడంతోపాటు ఉపవాసం ఉండే వారికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో శాంతి యూత్ క్లబ్ అధ్యక్షులు కొల్లూరి రవి,ప్రధాన కార్యదర్శి కోయలకొండ రాజేష్, ఉపాధ్యక్షులు మెంద రఘు, నిర్వాహకులు తాటిపల్లి శ్రీనివాస్,బండి సంపత్,పిఆర్. మెహ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్,విఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ రన్నరప్ గా నిలిచిన చిల్కానగర్ సేవ్ దటైగర్ టీం..

**అభినందించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** మహాశివరాత్రి జాగరణలో భాగంగా ప్రతి సంవత్సరం సింగిరెడ్డి వికాస్ రెడ్డి,(ఎస్వీఆర్) ఆధ్వర్యంలో కుషాయిగూడ పద్మావతి కాలనీ వాలీబాల్ గ్రౌండ్ మైదానంలో లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఉప్పల్ చిల్కానగర్ డివిజన్ కు చెందిన సేవ్ ద టైగర్స్ టీం కెప్టెన్ కొల్లూరి శ్యామ్ టీం రెండవ స్థానం రన్నరపుగా రూ 30 వేలు గెలుపొందడం జరిగింది.గెలుపొందిన టీం సేవ్ ద టైగర్స్ కు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అభినందించారు. అనంతరం గెలుపొందిన టీం సభ్యులు ట్రోఫితో గ్రూప్ ఫోటో దిగడం జరిగింది.ఈకార్యక్రమంలో నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్, కొల్లూరి శ్యామ్ టీం సభ్యులు ఎం.డి.గౌస్, తిరుపతి, శ్యామ్, రాకేష్, రవి, మస్తాన్, భాను, వాసు,ప్రసాద్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




## భూగర్భ డ్రైనేజీ పనులకు టెండర్లు పిలవాలని జిఎంను కోరిన నాచారం కార్పోరేటర్ శాంతి సాజన్ శేఖర్



**ఉప్పల్,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ లోని భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారాని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయించిన పనులకు టెండర్లు పిలవాలని కోరుతూ గురువారం ఉప్పల్ లోని జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ ను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కలిసి విజ్ఞప్తి చేశారు.భూగర్భ డ్రైనేజీ పనులు జరగకపోవడం వల్ల అనేక ప్రాంతాల్లో సిసి రోడ్డు పనులు ఆగిపోయాయని జీఎంకు వివరించారు. త్వరగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు.అనేక ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం లేకపోవడం వల్ల సిసి రోడ్డు పనులను నిలిపివేయాల్సి వస్తుందని మంజూరైన వాటిని ప్రారంభించలేకపోతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయం నుండి శివపార్వతుల పల్లకిలో ఊరేగింపు..

**అన్న ప్రసాద వితరణ..**





**ఉప్పల్,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో బుధవారం రాత్రి జరిగిన శివపార్వతుల కళ్యాణ మూర్తులను గురువారం ఉదయం ఉప్పల్ పుర వీదులలో పల్లకిలో ఊరేగించి, అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయంలో సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్షపతి, రాజు గోపాలచారి, ఈశ్వర్, శ్రీను, మధు, విజయ్, పల్లెర్ల గోపి,చిరంజీవి,చోల్లెటి పురుషోత్తం, శ్రీధర్, రాజ మల్లేశ్ చారి, మహాంకాళి నరసింహ ముదిరాజ్, శామిర్ పేట హనుమంతు రెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్, శ్రీనివాస్ రావు, పి.రామేశ్,తీగ విఠల్ రావు, నర్సింగ్ రావు,మామిల్ల బాల్ రాజు, సురేష్, కుమ్మరి నర్సింగ్, శ్రీనివాస్, మల్లేశ్, మహేష్, సంతోష్, సాయి, శివ, ఉపేందర్, గౌతమ్, ప్రశాంత్,నవిన్ గౌడ్,శ్రీకాంత్ చారి,పాపయ్మల్లేశ్,ముదిగొండ రవి, జంగయ్య, తురాయి దాస్,కృష్ణ,నరసింహ చారి,బాల్ రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి,పసుపునెటి రమేష్, ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి, సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహెూత్సవం..




**నిజాంపేట,ఫిబ్రవరి27(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మల్లన్న కళ్యాణ మహెూత్సవంలో భాగంగా గురు వారం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహాశివరాత్రి పురస్కరించుకొని మల్లన్న స్వామి కళ్యాణం అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామన్నారు.ఆ ఎల్లమ్మ కృపతో గ్రామస్తుల సుభిక్షంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అబ్దుల్,తండ్రి ఇమామ్,గురువారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి,మృతుని కుటుంబానికి గ్రామ నాయకుల ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున దేవాలయంలో కన్నుల పండుగగా శ్రీ శివ పార్వతుల కళ్యాణం





**ఉప్పల్,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** ఉప్పల్ క్రికెట్ స్టేడియం సమీపంలో ఉన్న వెలుగుట్టలో కొలువు తీరిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం పుణ్య క్షేత్రం మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున ముస్తాబు చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నేతృత్వంలో కొనసాగుతున్న దేవాలయంలో పాలక మండలి ధర్మకర్తలు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విశిష్ట ఏర్పాట్లు చేసి భక్తులు విశిష్ట పూజలు చేసి పర్వశం పొందారు.బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు దేవాలయం పాలక మండలి చైర్మన్, ధర్మకర్తలు తదితర ప్రముఖులుచే నిర్మించబడిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలు సాక్షాత్తు ఆ శివ పార్వతులు భువి నుండి దివి వచ్చి కళ్యాణం జరుపున్నారనే అనుభూతితో ఉట్టి పడేలా జరిగింది. కళ్యాణ మహోత్సవం వెదపండితులచే ఒగ్గు డోళ్ళ చప్పుళ్లతో రంగ రంగ వైభవంగా చూడముచ్చటగా ఘనంగా జరిగాయి.ఉపవాస దీక్షలు, జాగరణ చేసే భక్తులే కాకుండా, ఉప్పల్, రామంతాపూర్, తార్నాక, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు తిలకించారు.తదనంతరం రాత్రి పదకొండున్నరకు లింగోద్భవకాల అభిషేకాలు ప్రారంభం కాగా,అభిషేక సేవలో భక్తులు పాల్గొని సర్వ గ్రహ భాదల తొలగించుకుని ఆ శివ పార్వతులు సంపూర్ణ అనుగ్రహం పొందారు.కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన మహాశివరాత్రి పర్వదినం ఉత్సవాలు పురస్కరించుకుని దేవాలయం ఈ.ఓ. రమాదేవి,పాలక మండలి చైర్మన్ జన్నీ రఘు, ధర్మకర్తలు ప్యాట మురళి కృష్ణ, సోమ బాలమణి,మాదడి రమేష్ రెడ్డి,గన్నారం విజయ్ కుమార్,రోండ్ల శ్రీకాంత్ రెడ్డి,సోమ జంగయ్యలతో పాటు ట్రస్ట్ సభ్యులు,ప్రముఖ న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ తదితరులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

## సాగర్ గ్రామర్ స్కూల్ తెరిపించాలని తల్లిదండ్రుల డిమాండ్..




**ఉప్పల్,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** ఇటీవల ఉప్పల్ లోని సాగర్ గ్రామర్ స్కూల్ లో జరగకూడని దురదృష్ట సంఘటన జరిగింది.అది ఓ కుటుంబంలో విషాదం నింపింది.తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చింది.కానీ ఆ ఘటన మూలంగా ఉన్న ఫలంగా స్కూల్‌ను సీజ్ చేయడం వల్ల వందలాది మంది విద్యార్థుల జీవితాలు ఆగమయ్యే పరిస్థితి ఏర్పడింది.వచ్చే నెలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి.ఈ నెల రోజులు విద్యార్థులకు ఎంతో కీలకమైన సమయం. ఏడాది పాటు చదివిన చదువు ఒకెత్తయితే,పరీక్షలకు ఈ సమయం ఎంతో విలువైంది.పదవ తరగతి బోర్డు పరీక్షలు. ఆ స్కూల్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు వచ్చే సమయం.పైగా ఈ నెల రోజులపాటు టీచర్లు ఆ విద్యార్థులను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాల్సి వుంటుంది.సిలబస్ ఒక్క అంశమే కాదు పరీక్షలపై ఆ విద్యార్థులకు అవగాహన పెంచాల్సిన అవసరం వుంటుంది.ఆ పరీక్షలపై పూర్తి స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దాల్సి వుంటుంది.ఇలాంటి సమయంలో ఒక సంఘటన దురదృష్టకరమే అయినా మిగతా పిల్లల భవిష్యత్తు కూడా అంతే ముఖ్యం.ఎక్కడ తమ పిల్లల జీవితాలు ఆగమౌతాయో అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాదికారి, మండల విద్యాధికారులను వేడుకుంటున్నారు. వెంటనే స్కూల్ తెరవాలని కోరుతున్నారు.ఇలాంటి సమయంలో తమ పిల్లల జీవితాలను ఇబ్బందుల్లోకి నెట్టొద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. సంఘటనపై దర్యాప్తు, ఇతర న్యాయ పరమైన అంశాల పేరు చెప్పి స్కూల్ ను అర్థాంతరంగా మూసేయడం వల్ల ఇతర విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని గుర్తు చేస్తున్నారు.ఉన్నతాధికారుల స్పందించి స్కూల్‌ను తెరిపించకపోతే ఆందోళన చేపట్టాల్సి వుంటుందని పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు..






**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి..**

**నిజాంపేట,ఫిబ్రవరి27(సూర్యరేఖ)**మండల కేంద్రంలో గురువారం పట్టభద్రులు,టీచర్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. పట్టభద్రులు 535,టీచర్లు35,మంది ఓటర్లు ఉన్నారని, ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత కల్పించామన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ కొనసాగిందని తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రులకు సంబంధించి 69శాతం,టీచర్లకు సంబంధించి 100కు 100శాతం పోలింగ్ అయినట్లు తాహసిల్దార్ సురేష్ కుమార్ అన్నారు.పోలింగ్ బాక్సులను కరీంనగర్ తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ,లు శ్రీనివాస్ రెడ్డి,బాల్ రాజ్, అర్ఐ ఇమాద్, పోలింగ్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి,ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన శ్రీ శివపార్వతుల పార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,లు పాల్గొన్నారు. హబ్సిగూడ డివిజన్ లో శ్రీ కోదండరామ శ్రీ రామలింగేశ్వర స్వామి,వెలుగు గుట్ట రామలింగేశ్వర స్వామి, వెంకట్ రెడ్డినగర్,ఈశ్వర ఫౌండేషన్ లో ఆధ్వర్యంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం ప్రత్యేక పూజలలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,టెంపుల్ డైరెక్టర్లు,సభ్యులు కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుర పరిధిలోని ప్రజలంతా ఇంటి పన్నులు,వ్యాపార లైసెన్సులు చెల్లించుటకు సహకరించాలి..

కమిషనర్ అమరేందర్ రెడ్డి



**తుర్కయంజాల్,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** పురపాలక సంఘ పరిధిలోని ప్రజలంతా సకాలంలో ఇంటి పన్నులు,వ్యాపార ట్రేడ్ లైసెన్సులు చెల్లించి తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని పుర కమిషనర్ అమరేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కమిషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించుట ద్వారా అన్ని రంగాలల్లో మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని, ప్రజలు మౌలిక వసతులు కల్పించుటకు కాలనీలా అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు త్వరగా చెల్లించాలని లేని యెడల జరిమానాలు తప్పవని, వ్యాపార లైసెన్సులను వ్యాపారులంతా పునరుద్ధరించుకోమని 2025 - 26 ఆర్థిక సంవత్సరం వ్యాపార లైసెన్స్ లను ముందస్తుగా 2025 మార్చి 31వ తేదీ లోపు చెల్లించాలని తెలియజేశారు.

## శివంపేట మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా దుర్గాభవాని మాత జాతర...







**శివంపేట,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం శివరాత్రి మరుసటి రోజు నిర్వహించే దుర్గాభవాని మాత జాతర కనుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా లింగమయ్యకు గావు కార్యక్రమము,పోతరాజుల వీరంగం ,మహిళలు పెద్ద ఎత్తున బోనాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుర్గభవాని కమిటీ సభ్యులు,రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా భవానికమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరి సహకారంతో జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన ఏమాజి..






**బెల్లంపల్లి,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొయ్యల ఏమాజి పరిశీలించారు. సిర్పూర్,బెల్లంపల్లి నియోజకవర్గాల్లోని బెల్లంపల్లి,తాండూరు,కన్నేపల్లి, కాగజ్ నగర్, సిర్పూర్ తదితర మండలాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు.మెజారిటీ ఓటర్లు బిజెపి వైపు మొగ్గు చూపారని తెలిపారు.సిర్పూర్ నియోజకవర్గంలో స్థానిక ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కేశవ్ రెడ్డి, పులగం తిరుపతి,గోవర్ధన్,శేషగిరి,చిరంజీవి, మహీధర గౌడ్, కమల,శీతల్,వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మాఫియాకు చర్యలు ఉండవా..

### ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులను వెంటనే అరికట్టాలి....

### ప్రతి కిరాణా కొట్టు బెల్ట్ షాపే..

### వసూళ్ల మత్తులో అధికారులు..

### బెల్ట్ షాపులు నివారించడంలో చర్యలు శూన్యం..

### మద్యం చట్టాన్ని అనుసరించే అధికారులు ఎక్కడ..



**కొల్చారం,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని గ్రామపంచాయతీలలో ప్రతి గ్రామంలో మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, మారుమూల (ఏజెన్సీ) గ్రామాలలో పేదల కుటుంబాలలో మద్యం బెల్ట్ షాపులు నిప్పులు కురిపిస్తున్నాయి.వీధి వీధినా మద్యానికి బానిస కావడం వల్ల భార్య భర్తలు మధ్యగొడవలు కొని గ్రామపంచాయతీ పరిధిలో వీధి వీధి మద్యం బెల్ షాప్ లు నిర్వహిస్తున్నారు.వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు.జోరుగా మద్యం,బెల్ట్ షాపులు,ఏరులై పారుతుండటం వల్ల కొన్ని కుటుంబాలు మద్యానికి బానిసలై అనారోగ్య ఫాలు అవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రతి యువత,యువకులు మద్యానికి బానిసలుగా అవుతున్నారని,మద్యం వల్ల జీవన మరణ సమస్యలు,ఆరోగ్య సమస్యలు,మద్య బంగారు కుటుంబాలు నలిగి పోతున్నాయని,మద్యం చట్టం ప్రకారం అనుసరించాలని,విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు గ్రామ గ్రామాన వీధి వీధిన వెలుస్తూ న్నాయని ప్రజలు మాట్లాడుతున్నారు.మద్యానికి సంబంధిత అధికారులు విచ్చలవిడిగా నిర్వహించకుండా కంట్రోల్ చేయాలని ఎమ్మార్పీ ధరలు పట్టిక ఏర్పాటు చేయాలని,మద్యం షాపులో 20 నుంచి 30 రూపాయల వరకు అదనంగా లాభంఘటిస్తున్నారని,బెల్ట్ షాపుల్లో ప్రతి బీరుకు 200 రూపాయలుకు అదనంగా 50 రూపాయలు దోసుకుంటున్నారు.క్వార్టర్ సీసా 220 రూపాయలు ఉంటే,అదనంగా 30 నుంచి 40 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు.

# ఎస్ఎల్ బిసి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ సహచర ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,ఫిబ్రవరి 27 ( సూర్యరేఖ)** ఎస్ఎల్ బిసి ఘటనలో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. గురువారం ఎస్ఎల్బి వద్ద మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ హరీష్ రావు సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దాదాపు ఐదు రోజులు పూర్తవుతున్నప్పటికీ సహాయక చర్యలు కనీసం ప్రారంభం కాలేదు,వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయన్ని సాధించడంలో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయిందన్నారు.కేంద్ర ప్రభుత్వ బృందాలు, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు,ఏజెన్సీ మధ్య సమన్వయం లోపించిందని దుయ్యబట్టారు.వీరికి డైరెక్షన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందని, మంత్రులు అక్కడికి వెళ్లి హెలికాప్టర్లలో టీవీ ఇంటర్వ్యూలు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు తప్ప,సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. పైనుంచి హెలికాప్టర్ లో చూస్తే సొరంగం లోపల ఏమన్నా కనిపిస్తాదా,ప్రత్యేకంగా చూడడానికి వీఎక్స్ రే కెమెరాలు ఉన్నాయా.? హెలికాప్టర్లలో చెక్కర్లు కొట్టుడు టీవీ ఇంటర్వ్యూలు ఏమిటో నాకు అర్థం కావడం లేదన్నారు.వారి ప్రాణాలు కాపాడటానికి ప్రతి నిమిషం కూడా చాలా ముఖ్యమైనటువంటిది.క్షణం కూడా చాలా విలువైనటువంటిది ఎంత తొందరగా సహాయక చర్యలు ప్రారంభించడం ద్వారా వాళ్ల ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలని సూచించారు. లోపల ఆహారం లేక తాగునీరు లేక చావు బ్రతుకుల మధ్య కొట్టాడుతున్నారు.వారి ప్రాణాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ కరువైంది ఏమో అనిపిస్తుంది. సహాయక చర్యలు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం దారుణం. ప్రమాదం జరగటం దురదృష్టకరం, ఇలాంటి పరిస్థితుల మధ్య ఘటన జరిగింది.ఆ విషయాలన్నీ బయటికి రావాలి. జరిగిన సంఘటన తర్వాత ప్రభుత్వ స్పందన బాధాకరంగా ఉంది.రేవంత్ రెడ్డి హెలికాప్టర్ వేసుకొని ఎన్నికల ప్రచారానికి వెళ్లిండు.ఎనిమిది మంది ప్రాణాలు ముఖ్యమా.? ఎన్నికల ప్రచారం ముఖ్యమా రేవంత్ రెడ్డికి.? కనీసం అక్కడికి వెళ్లి,ఒక డైరెక్షన్ ఇవ్వడంలో రేవంత్ రెడ్డి,నీటి పారుదల మంత్రి పూర్తిగా ఫెయిలయ్యారు. సహాయ చర్యలకు విఘాతం కల్పించవద్దు,ప్రభుత్వానికి సహకరించాలి, సమయమనం పాటించాలని గత నాలుగైదు రోజులుగా బీఆర్ఎస్ పార్టీ ఉంది.బాధ కలిగించే అంశం ఏమిటంటే ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఒక్కొక్కరు ఒక్కో మాట చెబుతున్నారు.అనేక టీమ్ లు వచ్చాయని అంటున్నారు,కానీ డైరెక్షన్ ఈ ప్రభుత్వం ఇవ్వాలి. కానీ అందులో పూర్తిగా ఫెయిల్ అయ్యారు.మేము సమయమనం పాటిస్తుంటే కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తం టన్నెల్ దగ్గర కూర్చొని బీఆర్ఎస్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి బీఆర్ఎస్ మీద బురదచల్లుతున్నాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీళ్లు,వాటరు అంటూ ఏవో ఏవో మాట్లాడుతున్నాడు.ఆయన గురించి మాట్లాడుడు దండగ.ముఖ్యమంత్రి మాటలకు ఉత్తమ్ మాటలకు పొంతన లేదు.బీఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్కు లేదు.తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, ఇతరుల మీద నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

# రామాయంపేటలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు







**భారీ బందోబస్తు..72 శాతం పోలింగ్..**

**రామాయంపేట,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు (మెదక్, నిజామాబాద్ ,అదిలాబాద్, కరీంనగర్) గురువారం ప్రశాంతంగా ముగిసాయి.పట్లభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 72 శాతం నమోదు అయినట్లు స్థానిక తహసిల్దార్ రజిని కుమారి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ స్టేషన్ గేటు లోపల ఉన్న 117 మంది ఓటర్లకు అధికారులు స్లిప్పులు ఇచ్చి వారు ఓటు వేసే వరకు చర్యలు తీసుకున్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 223,81 రెండు పోలీస్ స్టేషన్ల ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా ఉన్నతధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్లను మెదక్ ఆర్డీఓ రమాదేవి రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారితో కలిసి ఆకస్మికంగా సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రామాయంపేట ఎస్సై బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి,బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద పట్టబద్రులు 950 మంది ఉండగా అందులో (పురుషులు 429, మహిళలు 223 మంది) ఉపాధ్యాయులు 81 మంది ఓటర్లు (అందులో64 మంది పురుషులు,17 మంది మహిళలు) ఉన్నారు.రెండు పోలీస్ స్టేషన్లో కూడా ఓటర్లు బారులు తీరి, తమ ఓపికతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రధానోపాధ్యాయుడు నవాత్ సురేష్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్..





**ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా.**

**పట్టభద్రుల స్థానానికి 68.50శాతం..ఉపాధ్యాయుల స్థానానికి 94.42 శాతం పోలింగ్ నమోదు**

**రామగుండంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు..**

**రామగుండం,పెద్దపల్లి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లాలో పట్ట భద్రులు,ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా అన్నారు.గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పట్టభద్రులు,టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా మాట్లాడుతూ... జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని,సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామని అన్నారు.ఉదయం 8గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 13,098 మంది, మహిళలు 8,160 మొత్తం 21,259 మంది ఓటర్లు అనగా 68.50 శాతం,టీచర్స్ ఎన్నికలలో పురుషులు 611 మంది, మహిళలు 438 మొత్తం 1049 మంది ఓటర్లు అనగా 94.42 శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించామని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రామగుండంలోని సేక్రేడ్ హర్ట్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ పర్యటనలో రామ



గుండం తాహసిల్దార్ కుమారస్వామి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమరవెల్లి లింగేశ్వరుని హెూమగుండంలో యజ్ఞం..

**నార్సింగి చేగుంట మండల మాజీ వార్డు మెంబర్ బోయిని భూషణం దంపతులు..**



**చేగుంట,ఫిబ్రవరి 27 (సూర్యరేఖ)** శివరాత్రి పురస్కరించుకొని కొమరవెల్లి కమాన్ వర్దున్న శ్రీశ్రీ నిజమానంద సద్గురు బాలమాంబ గురు ఆధ్వర్యంలో హెూమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు మెంబర్ బోయిని భూషణం దంపతులు మాట్లాడుతూ.. హెూమం గుండంలో యజ్ఞం నిర్వహించారు.యజ్ఞలో బ్రాహ్మణులు కొండపాక సాగురు పంతులు శర్మ నరసింహ చారి శర్మ రవి,శర్మ వేద పండితులతో పూజలు నిర్వహించారు. సుఖ సంతోషాలతో ప్రజలు బాగుండాలని యజ్ఞంలో 9 మంది కుటుంబ దంపతులతో ఈ యజ్ఞంలో ఓంకారడం జరిగిందని తెలిపారు.

## బీజేపీ కార్యకర్తలపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలి..

**రఘునాథ్ వెరబెల్లి**



**మంచిర్యాల,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)**బీజేపీ కార్యకర్తలపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్, లు వెరబెల్లి మంచిర్యాల డీసీపీని కలిసి మెమోరాండం అందించారు.గురువారం నస్పూర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ వద్ద ఉన్న బీజేపీ నాయకుడు కమలాకర్ రావుపై నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ చేయిచేసుకోవడంతో ఎస్ఐ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు.ఈ నేపథ్యంలో ఆందోళన చేస్తున్న సమయంలో మంచిర్యాల ఏసీపీ,సీఐల సమక్షంలో కాంగ్రెస్ గూండాలు పోలీసుల వద్ద లాఠీలు లాక్కొని బీజేపీ కార్యకర్తలపై దాడి చేయడం,రాళ్లతో దాడి చేయడం వంటి ఘటనకు పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్,గాజుల ముఖేష్ గౌడ్,పెద్దపల్లి పురుషోత్తం, పురుషోత్తం జాజు,జోగుల శ్రీదేవి,సత్రం రమేశ్,పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కపై చిరుత దాడి..

**చిరుతపులి సంచరిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు...**




**రామాయంపేట,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వాయికుంట ప్రాంతంలో గోల్పర్తి గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ పొలాల వద్ద గత మూడు రోజుల క్రితం ఒక లేగ దూడను చిరుతపులి దాడి చంపేసింది.అలాగే బుధవారం అర్ధరాత్రి వ్యవసాయ పొలం వద్ద కాపలాగా ఉన్న కుక్కను చిరుతపులి దాడి చేసి చంపి తినివేసిందని రైతులు తెలిపారు.ఈ విషయమై స్పందించిన రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్ గురువారం ఫారెస్ట్ సిబ్బందిచే సర్వాయికుంట ప్రాంతంలో రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి చిరుతపులి కుక్కను చంపి తినివేసిన ప్రదేశాన్ని ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు. అనంతరం ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ...రైతులు సర్వాయికుంట ప్రాంతంలో లేగ దూడలను రాత్రి వేళలో కట్టేయకూడదని,రాత్రివేళలో రైతులు అక్కడికి ఎవరు వెళ్ళకూడదని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ విషయంలో తాము చిరుతపులి ఆనవాళ్లు గుర్తిస్తున్నామని త్వరలోనే చిరుతపులిని పట్టి బంధిస్తామని ఆయన తెలియపరచారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి


**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**మంథని,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కోరారు.మంథని మండలం గుంజపడుగు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్దమైన శివ శంకర్ కిరాణ దుకాణంను ఆయన పరిశీలించి బాధితుడు ఊదరి శివశంకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో జీవనాధారమైన కిరాణ దుకాణంలోని సామాన్లు,వస్తువులు కాలి బూడిదయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆధారం కోల్పోయిన బాధితుడికి సాయం అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ ప్రమాదంపై అధికారులు స్పందించి ప్రభుత్వపరంగా ఆదుకునే విదంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలి..





## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 27** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ ఆకాంక్షించారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్‌పహాడ్ లోని దర్గా హజ్రత్ బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలను పురస్కరించుకొని ఎమ్మెల్యే దర్గాను సందర్శించారు.ఈ సందర్భంగా దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. నియోజకవర్గం ప్రజలు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ప్రతి సారి ఈ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రార్థనలు చేస్తానని ఆయన వివరించారు. ఉర్సు ఉత్సవాలు మన సంస్కృతిలో భాగమయ్యాయని అన్నారు.ఈ ఉత్సవాలకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొంటారని తెలిపారు. ఉర్సుకు కావాల్సిన ఏర్పాట్లను గురించి వాకబు చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నవితరణ కార్యక్రమంలో పేదలకు అన్న వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్



నాయకులు సరికొండ వేంకటేష్,వికలాంగుల సమాఖ్య ప్రతినిధి మహేబూబ్,ముస్లిం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ,పశువైద్య,ఉద్యాన వర్సిటీల సమస్యల పరిష్కారానికి మూడు వర్సిటీలు కలిసి పని చేయాలి





### రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆయా వర్సిటీలకు వేదిక కావడం సంతోషకరం..
### నియోజకవర్గంలో వర్సిటీల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటా..
### వైస్ ఛాన్సులర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 27**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి విస్తృత సేవలు అందించడం సంతోషంగా ఉందని శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.వ్యవసాయ వర్సిటీతో పాటు ఉద్యానవన,పశువైద్య విశ్వవిద్యాలయాలు సైతం స్థానికంగా విశేష సేవలు అందిస్తున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. గురువారం వ్యవసాయ వర్సిటీ ఆడిటోరియంలో వైస్ ఛాన్సులర్ల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ వర్సిటీ వీసీ అల్దాస్ జానీ ఆధ్వర్యంలో వెటర్నరీ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సిలర్ గా నియమితులైన జ్ఞాన ప్రకాష్ ను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సైతం ఈ విశ్వవిద్యాలయానికి ఎంతో చరిత్ర ఉందని గుర్తు చేశారు.అలాంటి యూనివర్సిటీ తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో రైతులకు బాసటగా నిలుస్తూ ముందుకు సాగుతుందన్నారు. అందులో ఆయా వర్సిటీల కృషి మరువలేనిదని కొనియాడారు.ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో రైతాంగానికి విశేషంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.దీంతో పాటు నియోజకవర్గంలోని వర్సిటీలలో ఏవైనా సమస్యలు ఎదురైనా తన దృష్టికి తేవాలని,వాటి పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు.ఈ మేరకు ఆయా వర్సిటీల వీసీలు చొరవ చూపాలని అన్నారు. వ్యవసాయ, పశువైద్య,ఉద్యాన యూనివర్సిటీలకు ఎలాంటి సహకారం అవసరమైనా తనకు తెలియజేయాలని,ఈ మేరకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.మూడు యూనివర్సిటీల ఉపకులాధిపతులు ఒకే వేదికపై వచ్చి యూనివర్సిటీల సమస్యలపై సానుకూలత చర్చించుకోవడం గొప్ప పరిణామంగా ఆయన అభివర్ణించారు.వర్సిటీల సమస్యల పరిష్కారానికి ఈ వేదిక పునాది కావాలని ఆయన ఆకాంక్షించారు.యూనివర్సిటీ పురోగతిలో మీ వెన్నంటే ఉంటానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం హార్టికల్చర్ వీసీ డాక్టర్ రాజి రెడ్డి,రిజిస్టర్ విద్యాసాగర్,డీన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వర మహాక్షేత్రంలో ఘనంగా శివపార్వతి కళ్యాణ మహోత్సవం

**శివనామస్మరంతో మారుమోగిన ఆలయం**
**ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు**
**అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం**

**యాచారం,ఫిబ్రవరి27(సూర్య రేఖ)** మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని నందివనపర్తిలో నందీశ్వరాలయంలో రెండవ రోజు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,అభిషేకాలు అర్చనలతో ఆలయం శివనామస్మరంతో మారుమోగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాచర్ల లక్ష్మి కళ వెంకటేశ్వర్లు నందీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం నిర్వహించే అన్నదాన కార్యక్రమం వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పల్లా జయెందర్ రావు,రాచర్ల వెంకటేశ్వర్లు,మూడేడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించి,శివ పార్వతి కళ్యాణం కొరకు శివపార్వతుల విగ్రహాలను శాస్త్రోక్తంగా నందీశ్వర ఆలయం నుండి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా కళ్యాణ మండపం తీసుకరాగా..కళ్యాణ మహోత్సవంలో ముడెడ్ల వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొని శివపార్వతుల కళ్యాణం వేద మంత్రోచ్ఛరణాల నడుమ శాస్త్రోక్తంగా అంగరంగ వైభవోపేతంగా జరిగింది. కల్యాణాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొని శివపార్వతుల కృపకు పాత్రులయ్యారు.అంతకు ముందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.మహా శివరాత్రి సందర్భంగా మహాశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఆ మహాదేవుని ప్రజలు కోరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..శుక్రవారం తెల్లవారుజామున 6 గంటలకు రథోత్సవము, అభిషేకాదులు, శ్రీ పార్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, అష్టదిక్పాలక బలి, ముగింపు పూజ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మోటే శ్రీశైలం,డాక్టర్ మాజీ సర్పంచ్ రాజు



నాయక్,మాజీ ఉపసర్పంచ్ నర్రె భాష,వరికుప్పల సుధాకర్, పోలేమోని రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ జయ ప్రకాశ్,మస్కు కుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్రె శ్రీశైలం, ఎస్సీ సెల్ ముచర్ల యాదగిరి, కొండాపురం శ్రీకాంత్,గౌర శ్రీనివాస్,సామ మధు,యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ తెలుగమళ్ళ ప్రశాంత్,వైస్ ప్రసిడెంట్సాయి కిరణ్, లడ్డు,ముక్తాల సాయికిరణ్,బన్నీ,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరఆలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

**అంగరంగ వైభవంగా రెండు రోజులపాటు ఉత్సవాలు**
**స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటిశేఖర్ రెడ్డి**
**దంపతులు ఘనంగా అన్నదాన కార్యక్రమం**




**యాచారం,ఫిబ్రవరి27(సూర్య రేఖ)** యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని సిద్దేశ్వర ఆలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. అతి పురాతనమైన శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి సంవత్సరం లాగే సంవత్సరం ఈ భక్తజనం సిద్దేశ్వరున్ని అధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు.బుధవరం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అలాగే భక్తులను ఉత్సాహ పరచడం జరిగింది. సిద్దేశ్వర ఆలయం చుట్టు విధ్యుత్ దీపాలతో అలంకరించడం జరిగింది.గురువారం ఉదయం బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి దంపతులు,మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయ శ్రీ రవిందర్ రెడ్డి శివపార్వతుల కళ్యాణానికి సమర్పించి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగింది. కళ్యాణం అనంతరం బిఎన్ రెడ్డి ట్రస్టు చైర్మెన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. రెండు రోజులుగా జరిగిన ఈ ఉత్సవాల ఏర్పాట్లు దగ్గర ఉండి చేసిన బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి ని ఆలయ నిర్వహకులు సన్మానించారు.ఈ కార్యక్రమములో ఆలయ కమిటి చైర్మన్ పోచారం మహేందర్ రెడ్డి, కాళ్ళ జంగయ్య, ముక్తాల శివరాజ్, కొండాపురం పాండు, కొంగర లింగం, ఇర్పాక సుధాకర్ రెడ్డి , నూకం మహేందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు



**శివంపేట,ఫిబ్రవరి27(సూర్య రేఖ)** శివంపేట్ మండలంలోని చెంది గ్రామంలో శ్రీ ఎల్లమ్మ బోనాల జాతరలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,చింతల కరుణాకర్ రెడ్డిలు పాల్గొని ఎల్లమ్మ తల్లి దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా,మండల ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసినా మహిళా అధ్యక్షురాలు




**కామారెడ్డి,ఫిబ్రవరి27(సూర్య రేఖ)**నిజామాబాద్,కరీంనగర్,ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ వినియోగించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చొరవతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు ఓటు వేశారని ఆమె అన్నారు.ఈ సమావేశంలో టీపీసీసీ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి పాక రవిప్రసాద్,కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు పండ్లరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**కొల్చారం,ఫిబ్రవరి27(సూర్య రేఖ):** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టి పల్లి గ్రామ శివారులో గల ఏడుపాయల దేవస్థానం వెళ్ళు మార్గంలోని కొమ్ము రాజు గారి కిరాణా డబ్బా పక్కన గలఖాళీ స్థలంలో మృతుడు అగుపట్లూరి సిద్ధి రాములు (50) బుధవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో మెదక్ జిల్లాలోని ఏడుపాయల దుర్గ భవాని మాత ఆలయానికి వెళ్ళు చున్నానని,తన ఇంట్లోని కుటుంబసభ్యులతో తెలిపివచ్చాడు. గురువారం సుమారు రెండు గంటల సవయంలో మృతుడు పట్లూరు సిద్ధిరాములు కొమ్ము రాజు కిరాణం డబ్బా పక్కన ఖాళీ స్థలంలో నోటిలో నుండి తెల్లని నూరుగా కారి ఉండి మరణించి ఉన్నాడని గుర్తించారు.మృతుడి కుడి కన్ను కనుబొమ్మ పై,కుడి



కన్ను కిందగాయం అయ్యిందని,ఆ వ్యక్తికి ఏదైనా అనారోగ్య సమస్య వలన చనిపోయినట్లు పైకి కనబడుతుందనిని,మృతుడి కొడుకు పట్లూరి సుధాకర్ ఫిర్యాదు ఇచ్చారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక ముద్ర





**అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలే తమ మొదటి ప్రాధాన్యత..**
**వ్యవసాయ,ఉద్యాన,పశువైద్య విశ్వవిద్యాలయాలకి ఒకేసారి 1000 కోట్ల గ్రాంట్ ఇవ్వండి"..**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి జానయ్య వినతి..**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 27** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారిగా ఉపకులపతుల నియామకాలలో పూర్తి సామాజిక న్యాయం పాటించి చారిత్రక ఆత్మక ముద్ర వేశారని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు.ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తొలిసారిగా ఎస్సీ వ్యక్తిని ఉపకులపతిగా, నియమించారని,పశు వైద్య విద్యాలయానికి ఎంబీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ఉపకులపతిగా,అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తనను ఉపకులపతిగా నియమించారని తెలిపారు.ఈ నియామకాలతో రాజ్యాంగబద్ధమైన సామాజిక స్ఫూర్తి తన పాలనలో స్పష్టమైనట్లు తెలుస్తుందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 600 కోట్లు,ఉద్యాన విశ్వవిద్యాలయానికి, పశువైద్య విశ్వవిద్యాలయానికి 200 కోట్ల చొప్పున ఒకేసారి గ్రాంట్ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు.తమకి నిధులు కేటాయిస్తే పదివేల కోట్ల విలువ గల ప్రభావాన్ని చూపిస్తామని ముఖ్యమంత్రికి చెప్పినట్లు జానయ్య తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ విద్యా కోర్సుల్లో అమ్మాయిల సంఖ్య సుమారు 70% గా ఉందని వారికి వసతి గృహాల నిర్మాణానికి నిధులు ఇవ్వవలసిందిగా కోరానని తెలిపారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో గురువారం వ్యవసాయ,ఉద్యాన, పశువైద్య విద్యాలయాల ఉపకులపతుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.దీనిలో జానయ్య ప్రసంగించారు.వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న సుమారు 335 టీచింగ్ పోస్టుల భర్తీకి అనుమతి ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రిని గట్టిగా కోరినట్లు జానయ్య తెలిపారు. ఆ ఉద్యోగాల భర్తీ తమకు అత్యధిక ప్రాధాన్యతాంశమని జానయ్య స్పష్టం చేశారు.అధ్యాపకుల పదవీ విరమణ పెంపుకి తాను అనుకూలం లేదా వ్యతిరేకం కాదని జానయ్య తెలిపారు. పదవీ విరమణ వయసు పెంచవలసిందిగా కొందరు పెంచవద్దని మరి కొందరు అడుగుతున్నారన్నారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తనకు అభ్యంతరం లేదని అన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నో ఏళ్లగా పెండింగ్ లో ఉన్న విశ్వవిద్యాలయ అధికారుల పోస్టుల్ని, భర్తీ చేసినట్లు తెలిపారు.బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థుల ఇతర సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. రైతాంగ సంక్షేమం కోసం మూడు విశ్వ విద్యాలయాలు కలిసి పని చేయాలని జానయ్య అన్నారు.అందులో భాగంగా తొలి అడుగుగా వచ్చే ఏడాది నుంచి మూడు విశ్వవిద్యాలయాలు కలిసి బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల క్రీడా పోటీలు సంయుక్తంగా నిర్వహిద్దామని ఆల్దాస్ జానయ్య ప్రతిపాదించారు. ప్రజాస్వామిక స్ఫూర్తితో అందరి అభిప్రాయాల్ని పరిగనలోకి తీసుకుని అన్ని అంశాలని పరిష్కరించడానికి కృషి చేస్తానని జానయ్య హామీ ఇచ్చారు.మూడు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. బోధన,బోధ నేతర సిబ్బంది,శాస్త్రవేత్తలు కూడా తమ వంతు బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహించాలని ఆయన సూచించారు. వ్యవసాయం, ఉద్యాన,పశు వైద్య విశ్వవిద్యాలయాలు అనేక అంశాల్లో కలిసి పనిచేయాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజిరెడ్డి అన్నారు.పంటల వైవిధ్యీకరణ, వాతావరణ మార్పుల ప్రభావం,మార్కెట్ రిస్కులు,టెక్నాలజీల వల్ల ఎదురయ్యే రిస్క్ లని ఎదుర్కోవడానికి సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి తోడ్పాటుని అందించడానికి సంసిద్ధంగా ఉందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రాజిరెడ్డి సూచించారు. వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, సిబ్బంది సహకారంతో ముందుకెళ్తానని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయానికి కొత్తగా ఉపకులపతిగా నియమితులైన డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాష్ తెలిపారు. మూడు విశ్వవిద్యాలయాల మధ్య ఉన్న చిన్న చిన్న విభజిత సమస్యల్ని కలిసి పరిష్కరించుకుందామని కోరారు.ఈ సందర్భంగా ఎం.జ్ఞాన ప్రకాష్ ని ఎమ్మెల్యే, ఉపకులపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సత్కరించారు. టిపిఎస్ఏ అధ్యక్షుడు బి. విద్యాసాగర్,బోధ నేతర సిబ్బంది యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ నాయక్, బిసి సంస్థల ప్రతినిధి వెంకటేష్, ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రతినిధి డాక్టర్ చీనా నాయక్,పశు వైద్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకటరమణ, యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం.గోవర్ధన్, విద్యార్థి నాయకులు శ్రీధర్,రాజ్ కుమార్ లు తమకు సంబంధించిన అంశాల్ని ఉపకుల పతుల ముందు ప్రస్తావించారు.

## రైతులకు సాగునీరు అందేలా మంత్రి శ్రీధర్ బాబు చొరవ..

సాగునీటి కెనాల్ పరిశీలనలో కాంగ్రెస్ నాయకులు.



**ముత్తారం,పెద్దపల్లి బ్యూరో(సూర్యరేఖ)** ముత్తారం మండలంలోని పలు గ్రామాల రైతులకు సాగునీరు అందేలా మంత్రి శ్రీధర్ బాబు చొరవ చూపుతున్నారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ముత్తారం మండల రైతులకు సాగునీరు అందేలా మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని,ముత్తారం సాగు నీటి కెనాల్ పరిశీలనలో మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,లు తెలిపారు.గురువారం ముత్తారం నుండి అడవి శ్రీరాంపూర్ గ్రామానికి సాగునీరు వచ్చే కెనాల్ కు కొందరు రైతులు అభ్యంతరాలు తెలపడంతో రైతులకు సాగు నీళ్లు రావడంలేదని,రైతులు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు కెనాల్ వద్దకు వెళ్లి పరిశీలించారు.రైతులకు సాగునీరు అందేలా చూడాలని,అడవి శ్రీరాంపూర్ కు సాగునీరు అందించాలని ఉన్నతాధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా అధికారులు వచ్చి పరిశీలించి సమస్య పరిష్కారం చేయవలసిందిగా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారని,త్వరలోనే రైతులకు నీళ్లు అందేలా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూటీ రఫీ,ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,ముత్తారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత




**శివంపేట,ఫిబ్రవరి27(సూర్య రేఖ)** శివంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు పోచయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.17,500 పిల్లుట్ల గ్రామానికి చెందిన సోమన్న గారి పోచగౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.51 వేల చెక్కులను మెదక్ జిల్లా తాజా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బొగ్గుల యాదగిరి,కుమ్మరి శంకర్,తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల ఇందిరా శ్రీనివాస్,కల్లూరి ముత్యాలు,అంజిరెడ్డి,నారాయణరావు,రామచంద్రంగౌడ్,దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని జాగృతపరిచేవి కళలు

**- ఆలయ ఈవో చంద్ర శేఖర్ రెడ్డి**
**- కవులకు కళాకారులకు మెట్టినిల్లు...**





**కొల్చారం,ఫిబ్రవరి27(సూర్య రేఖ):** మెదక్ జిల్లా ఏడు పాయల నవదుర్గ భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా మొదటి రోజు బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఏడుపాయల జాతర ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా దేశ భక్తికి సంబంధించిన వివిధ కళాకారులు భరత నాట్యం, పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మ భక్తి భావాన్ని కల్గించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ..సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు. మంచి నైపుణ్యం గల,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని,వారు చేసే సాంస్కృతి, సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు.వారిలో ఉన్న ప్రతిభాపాటవాలు సమాజానికి అవగతమవుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మహాశివరాత్రి, వనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారని ఈ కార్య క్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కాకర్లపూడి రామచంద్ర రాజు,అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.


## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**కొల్చారం,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..గ్రామ శివారులో గల ఏడుపాయల దేవస్థానంకు వెళ్ళు మార్గంలో ఫస్ట్ బ్రిడ్జిపై ఎడమవైపు ఫుట్పాత్ పై ఒక గుర్తుతెలియని మృతదేహం ఉందని స్థానికులు గుర్తించారు. మృతుని వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుంది.ఆ వ్యక్తి ఒంటిపై బూడిదరంగు దానిపై డిజైన్తో కూడిన ఫుల్ షర్టు,బ్లూ కలర్ జీన్స్ పాయింట్,చాక్లెట్ కలర్ డ్రాయర్ ఉందని,కుడి చేయి పసుపు పచ్చని,ఎరుపు రంగు గల దారము కలదని గుర్తించారు.విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న కొల్చారం ఎస్సై మహ్మద్ గౌస్ దర్యాప్తు ప్రారంభించారు.మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 87126 57919,మెదక్ సిఐ మెదక్ రూరల్ ఫోన్ నంబర్ 8712657916 లలో సమాచారం ఇవ్వాలని కోరారు.

## మల్లన్నగుట్ట ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**-ఆధ్యాత్మికత ఆహ్లాదం పంచేలా ఆలయ ప్రాంగణం**
**-భక్తుల సౌకర్యాలపై స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలి**
**-దేవుడి అనుగ్రహంతో అందరికి మంచే జరుగాలి**
**-మంచి పద్ధతి ప్రశాంతత భక్తి మార్గంతోనే**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**మంథని,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** మంచి పద్ధతి,ప్రశాంతత భక్తి మార్గంతోనే సాధ్యమవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం నాచారం మల్లయ్యపల్లిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని మహాశివరాత్రి సందర్భంగా ఆయన సందర్శించి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మలయ్యపల్లికి చెందిన దివంగత మలయ్య ఇక్కడ దేవుడు ఉన్నాడని గ్రహించి సమాజానికి చూపించారని,ఆనాటి నుంచి ఈనాటి వరకు మల్లికార్జున స్వామిని ఆరాధిస్తున్నామని తెలిపారు.అయితే గతంలో అనేక మంది దాతల సహకారంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని,నీళ్లు సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు.ఇంకా ఆలయ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.మల్లికార్జున స్వామి ఆలయం ఆవరణలో ఆధ్యాత్మికత ఆహ్లాదం పంచేలా ఉంటుందని,ఈ క్రమంలో మరింత అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని,ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.భక్తులకు సేద తీరేలా షెడ్ల నిర్మాణంతో పాటు ఆహ్లాదకరమైన మంచి వాతావరణం కల్పించాలన్నారు.అయితే భక్తులకు సౌకర్యాలు కల్పించే అవకాశం తనకు వస్తే వదులుకోకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.మల్లికార్జున స్వామి అనుగ్రహంతో అందరికి మంచి జరుగాలని,పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## నాపై తప్పుడూ ఆరోపణలు చేసిన బిఎస్పీ మోహన్ పై కోర్టుకు వెళ్తా

**- వారి రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు చేస్తా**
**- కంప్యూటర్ ఆపరేటర్ జహీర్ ఆవేదన**



**ఆంధోల్,ఫిబ్రవరి27(సూర్య రేఖ) :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వర్ సర్వేనంబర్ 91లో గల పామ్ ల్యాండ్ దంద అనే వార్తకు నాకు ఎలాంటి సంబంధం లేదని,కావాలని నాకు మోహన్ అనే వ్యక్తి డబ్బులు అడిగితే ఇవ్వలేదు.అది మనసులో పెట్టుకొని నాపై కొంతమంది కావాలని బిఎస్పీ కి చెందిన మోహన్ అనే వ్యక్తి ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని కంప్యూటర్ ఆపరేటర్ జహీర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం ఇచ్చినా పేరు పేట్టి ఇలా పేపర్లో తప్పుడూ వార్త వేయించారన్నారు.ఫామ్ ల్యాండ్ అనే సర్వేనెంబర్లో ఎక్కడ అయినా పేరు లేదని,తనకు డబ్బులు రూ.లక్ష వరకు డిమాండ్ చేసాడన్నారు.తాను లేవు ఎందుకు ఇవ్వాలని అంటే ఇలా తన పరువుకు భంగం కలిగించేలా వార్త రాసారని,ఈ సంఘటనపై బిఎస్పీ రాష్ట్ర కమిటీకి,కోర్టుకు వెళ్లి పరువు నష్టం దవా వేస్తా అని ఎంపీడీఓ ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ జహీర్ ఆవేదన వ్యక్తం చేశారు.తనకు ఎంపీడీఓ ఆఫీస్ లో జాబ్ చేసుకొని జీవనం కొనసాగిస్తున్ననని, అలాంటి నాపై తప్పుడూ ఆరోపణలు చేసిన బిఎస్పీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి మోహన్ పై రాష్ట్ర కమిటీ చర్యలు తీసుకోని అతను నాలాంటి ఎంతో మందికి డబ్బులు అడిగిన సంఘటనలు చాలా వున్నాయన్నారు.కావున ఇలాంటి వారిని కోర్టు వెళ్లి అయిన సరే న్యాయపోరాటం చేస్తానని జహీర్ తెలిపారు.

# నన్నే కాదు నాకు పుట్టబోయే పిల్లల్ని కూడా వదల్లేదు, ఎందుకింత ద్వేషం..



ప్రేమకు కులమతాలతో పట్టింపు లేదు. అది కేవలం హృదయాల్ని తాకుతుంది. మనసుల్ని ఒక్కటి చేస్తుంది. సమాజం విధించిన కట్టుబాట్లను కాదనుకుని మనసు మాట విని పెళ్లి చేసుకున్నవారికి సూటిపోటి మాటలు తప్పడం లేదు. ఈ విషయంలో ఇప్పటికీ విమర్శలు ఎదుర్కొంటునే ఉన్నానంటోంది హీరోయిన్ ప్రియమణి ఈమె 2017లో ప్రియుడు ముస్తఫ రాజ్‌ను పెళ్లి చేసుకుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు తనపై ట్రోలింగ్ జరుగుతూనే ఉందని చెప్తోంది. సంతోషాన్ని పంచుకుందామనుకుంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రియమణి మాట్లాడుతూ.. నేను నా సంతోషకర క్షణాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటాను. అలా నా ఎంగేజ్‌మెంట్ విషయాన్ని ఓ రోజు సోషల్ మీడియాలో వెల్లడించాను. విచిత్రంగా చాలామందికి మా జంటపై విపరీతమైన అనుమానాలు పుట్టుకొచ్చాయి. అతడు నన్ను మతం మార్పిడికి ఒత్తిడి తెస్తాడని ఏవేవో ఊహించుకుని మాపై విషం కక్కారు. జనాలు ఎంతదూరం వెళ్లారంటే.. రేపు మాకు పుట్టబోయే పిల్లలు ఐసిస్‌లో చేరతారని కామెంట్లు చేశారు.

**ఇప్పటికీ అంతే..**

నేను సినిమా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తిని అయినంతమాత్రాన మీ నోటికి ఏదొస్తే అది అనేస్తారా? అసలు సంబంధం లేని వ్యక్తుల్ని కూడా విమర్శిస్తారా? ఆ ట్రోలింగ్ వల్ల రెండు, మూడు రోజులపాటు నేను మనిషిని కాలేకపోయాను. ఇప్పటికీ నా భర్తతో కలిసి దిగిన ఫోటోను షేర్ చేస్తే చాలు.. పదిలో తొమ్మిది కామెంట్లు మతం లేదా కులం గురించే ఉంటాయి అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ప్రియమణి చివరగా ఆఫీసర్ ఆన్ డ్యూటీ అనే మలయాళ సినిమాలో కనిపించింది. ప్రస్తుతం విజయ్ జన నాయగన్ మూవీ చేస్తోంది. అలాగే ద ఫ్యామిలీ మ్యాన్ 3లో నటిస్తోంది.




# సల్మాన్ ఖాన్ 'సికందర్' టీజర్ రిలీజ్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'సికందర్' జై హో సినిమా తర్వాత ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే మూవీ నుంచి గ్లింప్స్‌ను వదిలిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. "నాన్నమ్మ అతడికి సికందర్ అని పేరు పెట్టింది. తాత ఏమో సంజయ్ అని పెట్టాడు. కానీ ప్రజలు మాత్రం అతడిని రాజాసాబ్ అని పిలుస్తారు అంటూ టీజర్ మొదలైంది. ఈ టీజర్ చూస్తుంటే.. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుండగా.. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు.

# ఇలాంటి పాత్రల్లో మెప్పిస్తుందా?



పూజా హెగ్డే హీరోయిన్‌గా అరంగేట్రం చేసి దశాబ్దం దాటింది. కానీ ఇన్నేళ్లు గడిచినా ఆమెను ఒక గ్లామర్ హీరోయిన్‌గానే చూస్తున్నారు. ఆమె నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేసింది తక్కువ. 'అరవింద సమేత' లాంటి కొన్ని చిత్రాల్లో మాత్రమే కొంత నటనకు ప్రాధాన్యం లభించింది. అలాంటి పాత్రల్లోనూ ఆమె గ్లామరే హైలైట్ అయింది తప్ప.. నటన గురించి పెద్దగా మాట్లాడుకోలేదు. అందం కోణంలో తప్ప నటన కోసం చూడని కొద్దిమంది హీరోయిన్లలో పూజా ఒకరని చెప్పాలి. అలాంటి హీరోయిన్లను డీగ్లామరస్, పెయిన్ ఫుల్ క్యారెక్టర్లలో చూడడానికి ప్రేక్షకులు ఇష్టపడరు కూడా. గతంలో కాజల్ అగర్వాల్ కూడా ఈ కోవకే చెందేది. ఐతే పూజా కెరీర్లో తొలిసారిగా డీగ్లామరస్ రోల్ చేయబోతోందని.. ఆమెను ఒక షాకింగ్ క్యారెక్టర్లో రాఘవ లారెన్స్ చూపించబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. కాంచన సిరీస్‌లో నాలుగో సినిమా తీయడానికి రాఘవ లారెన్స్ రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో పూజా హెగ్డేను కథానాయికగా ఎంచుకున్నాడు. ఆమె ఈ సినిమాలో చెవిటి-మూగ అమ్మాయిగా కనిపించబోతోందనే వార్త ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పూజా లాంటి గ్లామర్ హీరోయిన్ ఇలాంటి పాత్ర చేయడం ఏంటి అని తన ఫ్యాన్స్ అవాక్కవుతున్నారు.




# జూన్ 20న నాగార్జున కుబేర మూవీ..

నాగార్జున, ధనుశ్ కీలక పాత్రల్లో నటిస్తోన్న చిత్రం కుబేర. ఈ సినిమాకు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజవుతుందని భావించినా అలా జరగలేదు. ఈ సినిమా రిలీజ్ కోసం నాగార్జున ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కుబేర టీమ్ విడుదల తేదీని ప్రకటించింది. ఈ మేరకు స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో నాగార్జున్, ధనుశ్‌తో పాటు బాలీవుడ్ నటుడు జిమ్ షర్బ్ కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ నాగ్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. రష్మిక హీరోయిన్‌గా నటిస్తుండడంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,